నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

1

మంగళవారం అక్టోబర్ 22, 2024 www.navatelangana.com

ధాన్యం కొనుగోళ్లల్లో సమస్యలా..?

08468-220051కు ఫోన్ చేయండి

- కంట్రోల్‌రూం ప్రారంభించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఏమైనా సమస్యలు వచ్చినపుడు జిల్లా కేంద్రం కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూం నెంబర్ 08468 220051 కు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని పౌర సరఫరాల జిల్లా మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూంను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. కంట్రోల్ రూం లో అందిన ఫిర్యాదు మేరకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, సహాయ పౌరసరఫరాల అధికారి నరసింహారావు, జిల్లా సహకార అధికారి రాం మోహన్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, తదితరులు పాల్గొన్నారు.

భుక్తికోసం జీవన పోరాటం

- చిన్నారులతో ప్రమాదకర విన్యాసాలు

నవతెలంగాణ-బోధన్



భుక్తికోసం ఊరుగాని ఊరికి వచ్చిన నిరుపేద సర్కస్ కళాకారులు గ్రామాలలో ప్రమాదకర విన్యాసాలు చేస్తూ దాతలు ఇచ్చిన దానితో జీవనం గడుపుతూ వారి విద్యను ప్రదర్శిస్తున్నారు. గత రెండు రోజులుగా సాలూర మండల కేంద్రంలో సర్కస్ విన్యాసాలతో ప్రజలను అలరిస్తున్నారు. మట్టిలో నుంచి సూదిని కంటితో తీయడం, నాగలిని పంటితో పైకి లేపడం, ఇరువైపుల కర్రలకు తాడుకట్టి దానిపై విన్యాసాలు చేసి అలరించారు. అలాగే పొడుగటి కర్రపుల్ల చిన్నారిని పడుకోబెట్టి నోటితో పైకి లేపే విన్యాసం ఒళ్లు గగుర్పొడిచేలా అనిపించింది. వీరి విన్యాసాలకు ముగ్ధులైన మానవతావాదులు తోచినకాడికి ఆర్థిక సహాయం చేశారు.



నుదా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కేశవేణు.. అభినందిస్తున్న మంత్రి, పీసీసీ అధ్యక్షులు తదితరులు

తప్పుడు ప్రచారాలు తిప్పి కొట్టాలి

- 'నుడా' ప్రజలతో మమేకమయ్యే పదవి : మంత్రి జూపల్లి కృష్ణారావు
- కష్టపడ్డ వారికే పదవులు
- కొత్తగా చేరిన వారికి మరో దఫా అవకాశం
- పీసీసీ చీఫ్ బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ నేతలు సోషల్ మీడియా, బహిరంగంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు మండిపడ్డారు. అవాస్తలు, ఆరోపణలను కాంగ్రెస్ కార్యకర్తలు ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని సూచించారు. రాజకీయ లబ్ధికోసం గ్రూప్-1 అభ్యర్థులను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. నగరంలోని సోమవారం నుడా చైర్మన్‌గా కేశ వేణు బాధ్యతల స్వీకరణ అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీ రైతు రుణమాఫీ, రైతు భరోసా, డబుల్ బెడ్రూం అంశాలపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. పదేళ్ల పాలనలో గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం తెలంగాణను అప్పుల్లోకి నెట్టిందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఓటర్ల నమోదు ఉద్యమంగా చేపట్టాలని చెప్పారు.

నూడా ప్రజలతో మమేకమయ్యే పదవి అని మంత్రి జూపల్లి అన్నారు. కేశ వేణు 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉండడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్ తర్వాత అత్యంత పెద్ద జిల్లా నిజామాబాద్ అని, అభివృద్ధికి అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజల్లో ఒకడిగా ఉండాలని కేశ వేణుకు సూచించారు.

ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌కు వచ్చిన వారు ఓపికతో ఉండాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. పార్టీలో ఉంటూ కష్టపడుతున్న వారికి భవిష్యత్తులో తప్పకుండా పదవులు వస్తాయన్నారు. కేశ వేణు నిబద్ధతగల నాయకుడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీ మధు గౌడ్ యాష్కి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మకరందం నుడా చైర్మన్ కేశ వేణుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ల చైర్మన్లు, ఈరవత్రి అనిల్, మానాల మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, కురుమ సంఘం నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రెక్కలకష్టం వర్షార్పణం

- భారీ వర్షానికి తడిచిన ధాన్యం
- సకాలంలో తూకం వేయకపోవడంతో తీవ్రంగా నష్టపోయినట్టు రైతుల ఆవేదన

నవతెలంగాణ-లింగంపేట్/పోతంగల్/సదాశివనగర్



లింగంపేట్ : ఆరబెట్టిన ధాన్యం మధ్యలో నుంచి దిగువకు వెళ్తున్న వరదనీరు.. నీటికి కొట్టుకుపోయిన ధాన్యాన్ని ఎత్తుతున్న మహిళా రైతు

ఆరుకాలం శ్రమకోడ్చి సాగు చేసిన పంటను విక్రయించేందుకు ఆరబెట్టగా.. సోమవారం మధ్యాహ్నం సమయంలో కురిసిన వర్షానికి తడిచి ముద్దయింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల వర్షం కురవడంతో ఆరబెట్టిన ధాన్యం తడిచింది. ఆకాశం మేఘాలు కమ్ముకోవడంతో పలువురు రైతులు జాగ్రత్త పడుతూ పట్టాలు కప్పగా.. మరికొన్ని చోట్ల ఉదయం నుంచి ఎండ కొట్టి మధ్యాహ్నం వేళ ఒక్కసారిగా వర్షం కురవడంతో పంటను కప్పి పెట్టేందుకు తీవ్ర ఇక్కట్లుపడ్డారు. ఈ క్రమంలో ధాన్యం తడిచింది.

లింగంపేట్ మండలంలోని కొండాపూర్, మంబోజి పేట్, భవానిపేట్ జల్దిపల్లి బోనాల్, రాంపూర్ బానాపూర్ బోయిన్‌పల్లి, మేంగారం గ్రామాలలో భారీ వర్షం కురవడంతో కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయింది. చేతికొచ్చిన వరి పంట తూకం వేసే సమయంలో అకాల వర్షానికి ధాన్యం తడవడంతో రెక్కల కష్టం వర్షార్పణమైందని అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

లింగంపేట్ మండలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన తూకంలో జాప్యం చేయడం వల్ల వర్షంలో ధాన్యం కొట్టుకపోయిందని రైతులు వాపోయారు. పలు చోట్ల కేంద్రాలు ప్రారంభించినా ఇప్పటివరకు తూకం వేయలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తేమ శాతం వచ్చిన తూకం వేయలేదని వర్షంతో ధాన్యం తడిచి మొలకలు వస్తాయని, దీంతో తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని వాపోతున్నారు.

సోమవారం కురిసిన భారీ వర్షం కారణంగా 50 వేల క్వింటాలపైగా మరి ధాన్యం తడిసి ముద్దయిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సకాలంలో తూకాలను ప్రారంభించాలని రైతులకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

పోతంగల్ : సోమవారం కురిసిన వర్షానికి ఆరబెట్టిన ధాన్యం తడిచి ముద్దయింది. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినప్పటికీ కొనుగోలు మాత్రం జరగడం లేదని రైతులు వాపోతున్నారు. తూకం వేయకపోడంతో ఎక్కడి ధాన్యం అక్కడే ఉందని, దీంతో వర్షం కురవడంతో తడిచినట్టు వాపోయారు. తూకం వేయాలని పలుమార్లు కోరినా ఎవరూ పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.





లింగంపేట్ : ధాన్యం తడుస్తుండటంతో ఏమీచేయలేక నిస్సహాయ స్థితిలో ఉన్న రైతు.. ధాన్యంలో నిలిచిన నీరు



పోతంగల్‌లో..



సదాశివనగర్‌లో నేలకొరిగిన వరి

మూఢనమ్మకాలను ప్రోత్సహిస్తున్న

కేజీబీవీ ఎస్ఓను టర్మినేట్ చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి విగ్నేష్ డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్



వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

మూఢ నమ్మకాలను ప్రోత్సహిస్తున్న మాక్లూర్ కేజీబీవీ ఎస్ఓ అనురాధను టర్మినేట్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విగ్నేష్ డిమాండ్ చేశారు. సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టికల్ 51 (ఏ) ప్రకారం ప్రతి విద్యా సంస్థలలో సైంటిఫిక్ టెంపర్‌ను పెంపొందించాలని భారత రాజ్యాంగం చెపుతుంటే కేజీబీవీ మాక్లూర్ ఎస్ఓ మాత్రం మంత్రాలను ప్రోత్సహిస్తుందని అన్నారు. అదేవిధంగా బాధిత విద్యార్థినికి డాక్టర్లతో చెకప్ నిర్వహించి వైద్యాన్ని అందించేటట్టుగా కషి చేయాలని కోరారు. ఈ ఘటన పైన డిస్టిక్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ రెండుసార్లు ఎంక్వయిరీ చేసినా ఆ రిపోర్టును బహిర్గతం చేయకుండా అడుగులకు మడుగులొత్తుతున్నారని అన్నారు. దాంతో పాటుగా జిల్లా డీఈఓ ఈ అంశంపై అంటి ముట్టనట్టుగా వివరించడం సరికాదని వాపోయారు. విధులు నిర్వహిస్తున్న టీచర్లను ట్రాన్స్‌ఫర్ లేదా బదిలీ చేయాలని బదిలీ చేస్తేనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు.

వినాయకుని లడ్డూ విషయంలో వేలంపాట పాడకపోతే విద్యార్థినిలు ఫెయిల్ అవుతారని భయభ్రాంతులకు గురి చేశారని అలాంటి ఎస్ఓ నూ టర్మినేట్ చేయాలని డిమాండ్ చేశారు. మాక్లూర్ కేజీబీవీని ప్రక్షాళన చేయాలని అన్నారు. దీనికి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు దినేష్, రమేష్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



ప్రజల వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రజావాణి కి వచ్చే దరఖాస్తు దారుల అర్జీలను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల ప్రజలు వారి సమస్యలపై దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు అర్జీ దారుని సమస్యను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణికి పలు సమస్యలపై 56 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. ఈ ప్రజావాణిలో జడ్పీ సి.ఈ.ఓ. చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగ ఫలితమే

నేటి శాంతి, సౌభ్రాతృత్వం

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్
- పోలీస్ అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ వారి ఆశయాలు కొనసాగిద్దాం : ఎస్పీ సింధుశర్మ
- జిల్లా వ్యాప్తంగా పోలీస్ సంస్మరణ కార్యక్రమాలు



రక్తదానం చేస్తున్న కామారెడ్డి ఎస్పీ సింధుశర్మ



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-కామారెడ్డి/కంఠేశ్వర్/డిచ్‌పల్లి

పోలీస్ అమరవీరుల త్యాగనిరతి ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న శాంతి, సౌభ్రాతృత్వం అని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 07 మంది పోలీసులు అసువులు బాసారని, వారి త్యాగ ఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని, పోలీసుల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని, ప్రజావ సరాల కోసం, సంరక్షణ కోసం ఏర్పడ్డ వ్యవస్థ పోలీస్ వ్యవస్థ అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. పోలీసుల అమరవీరుల సంస్మరణలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన అమరవీరుల స్తూపం వద్ద అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులతో కలసి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అమర వీరుల కుటుంబ సభ్యులకు 300 గజాల ప్లాటు పత్రాలు జిల్లా కలెక్టర్, ఎస్పీ అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శాంతిభద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు అభివృద్ధి సాధ్యమవుతుం దన్నారు.

అనంతరం ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో శాంతి స్థాపన కోసం అసాంఘిక శక్తులతో జరిపిన పోరులో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరనీయమని , అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని తెలిపారు. దేశ సరిహద్దుల్లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో పహార కాస్తున్న 10 మంది సిఆర్పిఎఫ్ పోలీసులను 1959లో ఇదే రోజున చైనా దేశానికి చెందిన సైనికులు హతమార్చారని, అప్పటినుండి వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం నిర్వహించుకుంటున్నట్టు తెలిపారు.

దేశవ్యాప్తంగా ఈసంవత్సరంలో తీవ్రవాదులు, సంఘ విద్రోహక శక్తుల వల్ల 214 మంది పోలీసులు అమరులయ్యారనీ, వారి త్యాగాలను స్మరించు కుంటూ వీరమరణం పొందిన త్యాగమూర్తుల కుటుంబాల సంక్షేమం, వారికి ఆర్థిక పరమైన ప్రయెజనాలను సర్వస్వం లభింపచేయడం, అయా కుటుంబాలకు మానసిక బలాన్ని అందించటమే పోలీసు అమర వీరులకు మనం అందించే నిజమైన నివాళి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి , కామారెడ్డి డీఎస్పీ నాగేశ్వరరావు, ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు, డిఎస్పి యాకూబ్ రెడ్డి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జార్జ్, తిరుపయ్య, సిఐలు చంద్రశేఖర్ రెడ్డి, సంపత్ కుమార్, సంతోష్ కుమార్, శ్రీనివాసులు, ఆర్ఐకు నవీన్ కుమార్, సంతోష్ కుమార్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన ఎస్పీ

అమరవీరుల సంస్కరణ దినోత్సవ సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయం లో ఎస్పీ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఎస్పీ స్వయంగా పాల్గొని రక్తదానం చేశారు. ఎస్పీతో పాటు మరో 40 మంది రక్తదానం చేశారు. వీరిని ఎస్పీ అభినందించారు.

కంఠేశ్వర్ : ప్రాణాలు కోల్పోయిన అమరులను స్మరించుకోవడం మన కర్తవ్యం అని పోలీస్ అమరవీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఉదయం 9 గంటలకు నిజామాబాద్ పోలీస్ పరేడు గ్రౌండ్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినము కార్యక్రమం నిర్వహించగా ఇప్పటి వరకు విధి నిర్వాహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యాక్రమంలో అదనపు కమీషనర్ (లా అండ్ ఆర్డర్) జి. బస్వారెడ్డి, స్పెషల్ బ్రాంచ్, సి.సి.ఆర్.బి, సి.సి.ఎస్, ఆర్మ్‌డ్ రిజర్వు ఎ.సి.పిలు, శ్రీనివాస రావు, రవిందర్ రెడ్డి, నాగేంద్రచారీ, నాగయ్య, ఎస్‌బీఎస్ఐ శ్రీశైలం, సిఐలు, ఎస్ఐలు పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు షకీల్ పాషా, అమరవీరుల కుటుంబాలు పాల్గొన్నారు.

నీతి, నిజాయతీ, సాహసం పోలీస్

డిచ్‌పల్లి : పోలీసు వారి విధినిర్వాహణ ఎంతో భాధ్యతాయుతమైనదని, నీతి, నిజాయతీ, సాహసం పోలీస్ గుండెల్లో విలీనం అవుతాయని, దేశానికి వెన్నెముకలా "పోలీసు" పిలువబడుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ 7వ బెటాలియన్ కమాండెంట్ ఎంఐ సురేష్ అన్నారు. సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకోని కమాండెంట్ యంఐ సురేష్ అద్వర్యంలో బెటాలియన్ ఆవరణంలో పోలీస్ అమరవీరుల స్థూపానికి కమాడెంట్ పుష్పగుచ్ఛంతో ఘనంగా నివాళులు అర్పించారు. తీవ్రవాదుల దుశ్చర్యల మూలంగా 7వ బెటాలియన్ కు చెందిన భిన్నేశ్వరరావు, దేవిదాస్, సుంకన్న, బాబర్ అలీ, గూలం రసూల్, ఏం సుభాష్ చంద్రబోస్, ఈసయ్య హేమంత్ కుమార్, జవహర్లాల్, మారుతి రావు ,వాసు, కే వేణు అమరులైయ్యారని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్స్ కె.పి శరత్ కుమార్, కె.పీ సత్యనారయణ, యూనిట్ మెడికల్ ఆఫీసర్ యన్. అనుపమా, ఎంఓటి. అయ్య వారయ్య, తదితరులు పాల్గొన్నారు.





డిచ్‌పల్లిలోని 7వ బెటాలియన్‌లో పోలీసుల గౌరవవందనం స్వీకరిస్తున్న కమాండెంట్.. నిజామాబాద్‌లో అడిషనల్ కలెక్టర్

కొనుగోలు కేంద్రాల కోసం రైతుల ధర్నా



రోడ్డుపై బైటాయించి ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తున్న రైతులు

నవతెలంగాణ-రెంజల్

కేంద్రాలు ఏర్పాటు చేసి తమ ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేశారు. సోమవారం రెంజల్ మండలం దూపల్లి గ్రామంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో ఆరుగాలం కష్టపడి పండించిన వరి.. వర్షానికి తడిచి ముద్దవు తుందని వాపోయారు. ఇంతవరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రైతుభరోసా నిధులు వేయాలని, రుణమాఫీ కానిఅర్హులకు వెంటనే మాఫీ చేయాలని కోరారు. రాస్తారోకోతో ఇరువైపులా వాహనాలు నిలిచిపోగా.. సమాచారం అందుకున్న అధికారులు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తామని ఫోన్‌లో హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో రైతులు గోపాల్ రెడ్డి, సత్యనారాయణ, ఎస్.సంజీవ్, గంగాధర్, సంజీవ్, మహేష్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉరిమింది.. కురిసింది

- నగరంలో వర్షానికి రోడ్లు జలమయం



రైల్వేస్టేషన్ సమీపంలో రోడ్డుపై నిలిచిన నీరు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలో సోమవారం మధ్యాహ్నం వేళ వర్షం కురిసింది. ఒక్కసారిగా వాతావరణం మారి ఉరుములతో కూడిన వర్షం కురిసింది. నిజామాబాద్ నగరంలోని పలు లోతట్టు ప్రాంతాల్లోకి వర్షపు నీరు చేరింది. ప్రధాన రోడ్లు జలమయం అయ్యాయి. మరో రెండు రోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలుపుతున్నారు. కొన్నిరోజులుగా ఎండ ఎక్కువగా కొట్టడంతో వేడెనెలకొని ఉండగా.. వర్షంతో వాతావరణం చల్లబడింది. కాగా నగర శివారులో గల ధాన్యం తడిచి ముద్దయింది.

నుడా చైర్మన్‌ను సన్మానించిన సెయింట్ ఆన్స్‌చర్చ్ సభ్యులు



నుడా చైర్మన్‌ను సన్మానించిన చర్చ్ సభ్యులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కేశ వేణును సెయింట్ ఆన్స్ చర్చ్ సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో కేశవేణును నుడా చైర్మన్‌గా నియమిస్తూ ఇటీవల అధికారికంగా వెల్లడించారు. సోమవారం ఆయన ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా చర్చి సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే అందజేసి అభినందించారు. కార్యక్రమంలో సభ్యులు బాలస్వామి, హ్యారీ విన్సెంట్, సిల్వర్ విన్ పాఠశాల కరస్పాండెంట్ ప్రవీణ్ కుమార్, అగస్టీన్, రాజేష్, జాఫ్సన్, బాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పురాతన కట్టడాలను పరిరక్షించండి



కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-బాల్కొండ

వారసత్వ సంపద ప్రభుత్వ కమిటీని పునరుద్ధరణచేసి జిల్లాలో ఉన్న పురాతన కట్టడాలను పరిరక్షించాలని సోమవారం అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలోకలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుకు విజ్ఞప్తి చేశారు. అలాగే బాల్కొండ ఖిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కూలీలతో ఖిల్లాలో ఉన్న ముళ్లపొదలను నిర్మూలించాలని కోరారు. మండల కేంద్రంలోని నిమిషాంబా దేవి కళ్యాణ మండపం వద్ద బోర్ వేయాలని స్థానిక ప్రజల తరపున కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అల్లకొండ ఖిల్లా పరిరక్షణ సమితి అధ్యక్షులు భూసం సత్యనారాయణ, కార్యానిర్వాహక అధ్యక్షులు బి.ఆర్ నర్సింగ్ రావు, సంయుక్త కార్యదర్శి డి.పవన్ పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు స్థలం పరిశీలన

నవతెలంగాణ-ధర్పల్లి

మండలకేంద్రంలోని డంపింగ్ యార్డు ఉన్న స్థలం సరిపడటం లేదని ఎంపిడిఓ బాలకృష్ణ, తహసీల్దార్ మాలతీకి విన్నవించగా సోమవారం పరిశీలించారు. పక్కనే అదనంగా ఉన్న సర్వే నంబర్ 195లో ఎకరం స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సర్వేయర్ సుప్రియ, గంగసాగర్, కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అమరవీరులకు నివాళి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జక్రాన్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ స్టేషన్లో పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు స్థానిక మాజీ సర్పంచ్ కాటిపల్లి నర్సారెడ్డి జాక్రన్‌పల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సొప్పరీ వినోద్, మాజీ వైస్ ఎంపీపీ జితేందర్ నాయక్, విడిసి సభ్యులు బాబురావు, నడిపి లింగేశ్, దోడ బాజన్న, ప్రశాంత్ గౌడ్, సురేష్, అధికారులు పాల్గొన్నారు.

న్యూసెన్స్ చేసిన వ్యక్తికి రెండు రోజుల జైలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మూడవ పోలీస్ స్టేషన్ పరిధిలో న్యూసెన్స్ చేసిన వ్యక్తికి న్యాయ స్థానం రెండురోజుల జైలు జైలు శిక్ష విధించిందని నిజామాబాద్ మూడవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మహేష్ సోమవారం తెలిపారు. మూడో టౌన్ ఎస్ఐ మహేశ్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం.. నగరంలోని హమాల్‌వాడీకి చెందిన సంఘి రమేశ్ వర్మ (52) తన తమ్ముడి భార్యతో ఆదివారం గొడవపడి న్యూసెన్స్ చేశాడని, బాధితుల ఫిర్యాదు మేరకు రమేశ్‌పై కేసు నమోదు చేశామని తెలిపారు. రమేశ్ వర్మను సోమవారం మార్నింగ్ కోర్టులో హాజరు పరిచారు. న్యాయమూర్తి రెండురోజుల జైలుశిక్ష విధించారని తెలిపారు. మూడో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా న్యూసెన్స్ చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి

- పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంఅండ్‌హెచ్ఓ



రికార్డులను పరిశీలిస్తున్న డీఎంఅండ్‌హెచ్ఓ

నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య అధికారి రాజశ్రీ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పలు రికార్డులను పరిశీలించారు. సకాలంలో వైద్యులు ఆసుపత్రికి రావాలని, ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని వైద్యులకు, సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కస్తూర్బాలో అన్ని సౌకర్యాలు ఉండేలా చూస్తాం



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్‌కుమార్

నవతెలంగాణ-భీంగల్ రూరల్

కస్తూర్బాలో అన్ని సౌకర్యాలు ఉండేలా చూస్తామని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోగల కస్తూర్బాగాంధీ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యపై ప్రత్యేక దృష్టి సారించిందని ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు కల్పిస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య శాఖపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో భీంగల్ కస్తూర్బా పాఠశాలలో ఫుడ్‌పాయిజన్ జరిగి చాలామంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని అన్నారు. తిరిగి అలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా చూస్తామన్నారు. పాఠశాలకు విశాల మైదానం ఉన్నప్పటికీ ఒక లెవెల్ లేదని వివరించగా, తీసి పాఠశాల యందు డైనింగ్ రూమ్, నీటి సౌకర్యం వంటి పనులు చేపడతామని తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన టాయిలెట్లను నిర్మిస్తామని అన్నారు. త్వరలో ఇంజనీర్లతో ప్రతిపాదనలు తెప్పించుకొని పాఠశాలకు కావలసిన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ నమోదు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ బార్ అసోసియేషన్ మాజీ సంయుక్త కార్యదర్శి జెస్సు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో న్యాయవాద బార్ అసోసియేషన్ అధ్యక్షులు తెడ్డు నర్సయ్య అధ్యక్షతన ఎమ్మెల్సీ ఓటరు నమోదు దరఖాస్తు ఫారాలను సోమవారం బార్ అసోసియేషన్‌లో అందజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తెడ్డు నర్సయ్య , సీనియర్ న్యాయవాది లోక భూపతిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ నమోదును ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ చేయించుకోవాలని అన్నారు. న్యాయవాదులందరూ ఓటర్‌గా నమోదు చేయించుకొని ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని రక్షించి అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి అరుణ్ కుమార్, న్యాయవాదులు చిలుక కిష్టన్న, పోచన్న, అమితాబ్ కిరాడ్, ఆవుల అశోక్, జిజి రామ్, అవారి రమేష్, సంగీత ఖాందేశ్, ఏర్గట్ల గణేష్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

మోపాల్ ఎలక్ట్రిసిటీ ఏఈగా నాగశ్రీవాణి

నవ తెలంగాణ-మోపాల్

ఇటీవల ఎలక్ట్రిసిటీ ఏఇల బదిలీలో భాగంగా ఇక్కడ పనిచేసిన బాబా శ్రీనివాస్ నిజామాబాద్ డివిజన్‌కు బదిలీ కాగా మండల ఎలక్ట్రిసిటీ ఏఈగా సోమవారం నాగ శ్రీవాణి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు తమ పంట పొలాల్లో ఎటువంటి విద్యుత్ సమస్యలు ఉన్న నేరుగా తన సంప్రదించవచ్చని ఆమె తెలిపారు.



డిచ్‌పల్లి: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్



సిరికొండలో...



జక్రాన్‌పల్లిలో...

రైతులను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

- ఐడిసిఎంఎస్ చైర్మన్ తారా చంద్ నాయక్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రైతులను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్ అన్నారు. సోమవారం రాంపూర్ డి సహకార సొసైటీ పరిధిలోని తిర్మన్ పల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తారాచంద్ నాయక్ మాట్లాడుతూ పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పండించిన పంటను రైతులు తక్కువ ధరకు అమ్ముకోవద్దని, మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని గత కొన్నేళ్ల నుండి నేరుగా రైతుల కల్లాల వద్ద నుంచి వరి ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించి వారి అకౌంట్లో డబ్బులను వేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర పొందాలని, ప్రభుత్వం 33 రకాల సన్నవడ్లను సేకరిస్తుందని, సన్నవరికి 500 బోనస్ రైతు ఖాతాల్లోనే జమ అవుతాయని పేర్కొన్నారు. బంగాళఖాతంలో అల్ప పీడన ద్రోణివల్ల వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు జాగ్రత్తగా ఉంటూ మార్గాలకు కష్టించి పండించిన పంటను కాపాడుకోవాలని, త్వరలోనే రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సహకార సొసైటీ సిఈఓ నాగరాజ్, మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీకాంత్ కుమార్ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ధర్పల్లి ప్రభాకర్, సహకార సొసైటీ డైరెక్టర్ బొక్క గంగాధర్, భస ప్రభు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

సిరికొండ : మండలంలోని తూంపల్లి సొసైటీ పరిధిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తూంపల్లి పరిధిలో గల గోప్య తాండ, సర్పంచ్ తాండల్లో సొసైటీ చైర్మన్ రాములు నాయక్ ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ కమ్మర్‌పల్లి అధ్యక్షులు నర్సయ్య, ఉపాధ్యక్షులు అబ్బాస్, డైరెక్టర్లు, సీఈఓ దేవిలాల్, సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : ఉమెన్స్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కోపరేటివ్ లిమిటెడ్ సహకార సంఘం జక్రాన్‌పల్లి ఆధ్వర్యంలో కలిగోట్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జైడి చిన్నారెడ్డి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి వెల్మల వసంత్ రావు, అర్గుల్ గ్రామ అధ్యక్షులు రాజు యాదవ్, కలిగోట్ వీడిసి సభ్యులు వాకిటి బోజన్న, మాజీ సర్పంచ్ గంగాధర్, దేవరజుల గంగరాజు . చైర్మన్ జైడీ వనిత, సీఈఓ కళ్యాణి, విలేజ్ సభ్యులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : వరి కొనుగోలు కేంద్రంలో మద్దతు ధర పొందాలని అర్గుల్ సింగిల్ విండో చైర్మన్ గంగారెడ్డి సోమవారం అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సంఘం లి.. అర్గుల్ సొసైటీలోని వరి కొనుగోలు కేంద్రాన్ని జక్రాన్‌పల్లిలో ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ అప్పాల చిన్నారాజన్న, సొసైటీ డైరెక్టర్లు, మాజీ సర్పంచ్ కాటిపల్లి నర్సారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ జక్కం బాలకిషన్, జక్రన్ పల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సొప్పరీ వినోద్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెల్మాల వసంత్, మైనార్టీ అధ్యక్షులు సైకిల్ టెక్స్ అక్బర్, వీడిసి సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ పోటీల్లో తొర్లికొండ విద్యార్థులకు బంగారు పతకాలు



జక్రాన్‌పల్లి : క్రీడాకారులను అభినందిస్తున్న పలువురు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

రాష్ట్ర సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో మండలంలోని తొర్లికొండ విద్యార్థులు బంగారు పతకాలు సాధించినట్లు ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ తెలిపారు. ఈనెల 18 నుండి 20 వరకు ఎనుమాముల రెడ్డిపాలెం, వరంగల్ జిల్లాలో జరిగిన 9వ రాష్ట్ర సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ బాలికల పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ విద్యార్థులు గెడం వనజ, గెడం సరిత జిల్లా జట్టులో పాల్గొన్నారన్నారు. జట్టు ప్రథమ స్థానానికి కృషిచేసి బంగారు పతకాలు అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి, తొర్లికొండ గ్రామస్పెషల్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్ అభినందించారు. విద్యార్థులు రాష్ట్ర పోటీల్లో రాణించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ముందు మరింత శిక్షణ ఇస్తూ జాతీయ పోటీల్లో రాణించేలా శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాయిలు, రామకృష్ణ, డాక్టర్ నరసింహ రావు, సునీత, కృష్ణ, మాలతి, ఓఎస్ శేఖర్ పాల్గొన్నారు.

ఆర్మూర్ : ఈనెల 28 నుండి 30 వరకు పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో జరిగే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ అండర్ -17 విభాగంలో మగ్గిడి పాఠశాలకు చెందిన హిమతేజ, శ్రీనిధి, స్పందన, బాలుర విభాగంలో జస్వంత్ ఎంపికయ్యారని వ్యాయామ ఉపాధ్యాయులు మధు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు హరిత, మాజీ సర్పంచ్, వీడీసీ సభ్యులు, పాఠశాల సిబ్బంది, క్రీడాకారులను అభినందించారు

భీంగల్ రూరల్ : నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత (బాలికల) పాఠశాల నుండి అండర్-17 కబడ్డీ పోటీలలో వాణి పదవ తరగతి విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. స్టాండ్ బై గా శరణ్య పదవ తరగతి విద్యార్థిని ఎంపిక అయింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి డి.స్వామి సన్మానించారు. జాతీయస్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లిలో వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద క్రిభ్ కో సంస్థ ఆధ్వర్యంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. కమ్మర్ పల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నరసింహ స్వామి శిబిరానికి హాజరైన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నరసింహ స్వామి ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా ఉండేందుకు ఆరోగ్య సూత్రాలను, పారిశుద్ధ్యం పై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ శిబిరాన్ని ప్రారంభించి, ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో క్రిభ్ కో కంపెనీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మేనేజర్ లక్ష్మీనారాయణ రెడ్డి, కమ్మర్ పల్లి సింగిల్ విండో చైర్మన్ రేగుంట దేవేందర్, సీఈవో శంకర్, హెల్త్ సూపర్వైజర్ మారుతి, హెల్త్ ఆఫీసర్ వెంకట రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ అందరికీ అమలు చేయాలి

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి డిమాండ్



మాట్లాడుతున్న సిపిఐ ఎంఎల్ నాయకులు

నవతెలంగాణ-ధర్పల్లి

రైతు రుణమాఫీ రాష్ట్ర ప్రభుత్వం అందరికీ వెంటనే చేయాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నిజామాబాద్ జిల్లా సహా కార్యదర్శి దాసు డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు రుణమాఫీ ప్రభుత్వం కొందరికి చేసి మరికొందరికి చిన్న చిన్న కారణాలతో ఆపడం సరికాదని అన్నారు. యుద్ధ ప్రాతిపదికన వెంటనే రుణ మాఫీ డబ్బులు జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రైతు భరోసా పథకం డబ్బులను అందించి ఎన్నికల వాగ్దానాన్ని అమలు చేయాలని ఆయన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సిరికొండ మండల కేంద్రంలో పేదలు సాగు చేసుకుంటున్న భూములకు ఫారెస్ట్ అధికారుల ఒత్తిళ్ల నుండి రక్షణ కల్పించాలని ఎమ్మెల్యే భూపతి రెడ్డిని కోరారు. తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కోర్సులను కూడా ప్రవేశ పెట్టడానికి రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమంలో పల్లె పల్లెకు కాలుకు గజ్జ కట్టుకొని, గొంతు విప్పి పాటలు పాడిన కళాకారులకు ఉపాధి కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో అర్హులైన పేదలకు రెండు పడకల గదులను నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతు వ్యతిరేక మూడు చట్టాలను, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని రాష్ట్ర శాసనసభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ భీంగల్ సబ్ డివిజన్ కార్యదర్శి వి.బాలయ్య, ప్రజా సంఘాల నాయకులు పద్మ, గంగాధర్, మల్కి సంజీవ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) నగర కమిటీ ఎన్నిక

- కార్యదర్శిగా బెజ్గం సుజాత



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన సీపీఐ(ఎం) నగర ఏడవ మహాసభ అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఏడుగురు కమిటీ సభ్యులతో ఏర్పాటు చేయగా సిపిఎం నగర నూతన కమిటీ కార్యదర్శిగా బెజ్గం సుజాతను ఎన్నుకున్నారు. సిపిఎం నగర పార్టీ కార్యవర్గ సభ్యులుగా నల్వాల నర్సయ్య, కటారి రాములు, కమిటీ సభ్యులుగా ఏ.అనిత, బి.అనసూయ, నవీన్, డి.దీపిక లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి సుజాత మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీల్లో ఇచ్చినవి అమలు చేసేంతవరకు ప్రజాపోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న విద్య, వైద్యం, ఉద్యోగం, నిత్యావసర ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించే వరకు ఆందోళనల కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు .

జిఓ 29ని రద్దు చేయాలి

- ఓపెన్ కేటగిరి అంటే ప్రతిభ ఉన్న ప్రతి ఒక్కరి హక్కు
- 23న రౌండ్‌టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

జీవో 29 రద్దుచేసి ఉద్యోగ నోటిఫికేషన్ వేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చౌహాన్ మోహన్ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జీవో నెంబర్ 29 రాజ్యాగానికి వ్యతిరేకమని, ఈ జీవో వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు ఉద్యోగ నియామకాల్లో తీరని అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఓపెన్ క్యాటగిరి అంటే కేవలం ఓసిలదే కాదు.. ప్రతిభ ఉన్న ప్రతి ఒక్కరి హక్కు అని పేర్కొన్నారు. ఆర్టికల్ 16 ప్రకారం ఆర్థికంగా సామాజికంగా వెనకబడిన వర్గాలకు ముందుకు తీసుకురావడానికి రాజ్యాంగ కల్పించిన హక్కు అని తెలిపారు. కానీ ఈ డబ్ల్యూసి రిజర్వేషన్ తీసుకువచ్చి బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉద్యోగాల్లో తీరని అన్యాయం చేస్తుందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలను రిజర్వేషన్ వరకు మాత్రమే పరిమితం చేసి ప్రతిభ ఉన్న ఓపెన్ కేటగిరి పోస్టుల్లో రానీయకుండా చేసే కుట్రనే జీవో నెంబర్ 29 అని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓపెన్ కేటగిరీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రజలను ఉద్యోగ నియామకాల్లో ప్రతిభ ఉన్న రానీయకుండా రిజర్వేషన్లకే పరిమితం చేసే కుట్ర కనబడుతున్నదని పేర్కొన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 29 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఓపెన్ కేటగిరి అంటే ఓసీ అగ్రకులాల వారు మాత్రమేనని 50శాతం ఉద్యోగాలను కట్టబెట్టే కుట్ర రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. గ్రూప్-1 పోస్టుల్లో జీవో 29 ఈ విధానాన్ని రద్దు చేసి మెయిన్స్‌లో అర్హత సాధించిన వారికి ఓపెన్ క్యాటగిరిలో ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల్లో ప్రతిభ ఉన్న ప్రతి ఒక్కరికి అవకాశం వచ్చే విధంగా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని పేరొన్నారు. దీనికోసం ఈనెల 23న సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో లంబాడి హక్కుల పోరాట సమితి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తుందని, కావున ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు.

పులి కోసం వెతకగా..
పిల్లి పిల్లలను పట్టుకున్నారు



అధికారులు పట్టుకున్న పిల్లి పిల్లా

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని గద్వాల్ క్యాంప్‌లో పులి కోసం వెతకగా జంగ పిల్లి పిల్లలు దొరికిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తమకు పొలాల్లో పులి కనిపించిందని అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో అధికారులు సంఘటన స్థలానికి వెళ్లి వెతకగా నాలుగు జంగ పిల్లి పిల్లలు దొరికాయి. కార్యక్రమంలో అటవీ శాఖ డిప్యూటీ రేంజ్ అధికారి అశోక్ కుమార్, బీట్ అధికారి ప్రగతి, పశు వైద్యురాలు ఉమమహేర్, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సొసైటీ చైర్మన్


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ చైర్మన్

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్
రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సొసైటీ చైర్మన్ హన్మంత్ అన్నారు. బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మండలంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరుకాలలు కష్టపడి పండించిన పంటను రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320, బి గ్రేట్ ధాన్యానికి రూ.2300 ప్రభుత్వం చెల్లిస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో దశరథ్, సీఈఓ సందీప్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, సాయిరెడ్డి, పండరి, నాగిరెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు


ఓటర్ నమోదులో పాల్గొన్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ-రెంజల్
మండలంలోని నీలా జిల్లా పరిషత్ పాఠశాలలో కరీంనగర్ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమాన్ని పిఆర్‌టియు జిల్లా మాజీ అధ్యక్షులు ఈ .శంకర్, రెంజల్ మండలం ఇంచార్జ్ మండల విద్యాశాఖ అధికారి కే. అంజనేయులు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు టి.సోమలింగం గౌడ్, కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో రెంజల్, నీలా, తాడ్‌బిలోలి, ఆదర్శ పాఠశాల, కేజీబీవీ, మైనార్టీ గురుకుల పాఠశాల ఉపాధ్యాయులకు ఓటర్ నమోదు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నర్సింహారెడ్డి, సాయిబాబా, నాందేవ్, శ్రీరామ్, అయూబ్, మండల అసోసియేట్ అధ్యక్షులు రఫిక్ హల్ అజీమ్ తాహెర్, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, మహిళ ఉపధ్యక్షులు అపర్ణ కార్యదర్శి రాజశ్రీ, జలంధర్ గౌడ్, రేఖ, నవీన్, శ్యామల, ఫిరోజ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎంబిబిఎస్‌లో సీటు సాధించిన విద్యార్థినికి నగదు అందజేత


కావేరిని సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్
మండలంలోని గోపాల్‌పేట్ గ్రామానికి చెందిన బెస్త సంగయ్య నవనీత దంపతుల కూతురు కావేరి ఎంబిబిఎస్‌లో సీటు సాధించడంతో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థినికి సోమవారం నగదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగిరెడ్డిపేట్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థినికి సన్మానించి నగదు అందజేసినట్టు వారు పేర్కొన్నారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు ఆదేశానుసారం విద్యార్థినికి సన్మానించి నగదు అందజేసినట్లు వారు పేర్కొన్నారు. విద్యార్థికి అవసరమైన ఎలాంటి సహాయమైనా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్‌రావు చేయడానికి సిద్ధంగా ఉన్నారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, క్రమశిక్షణ సంఘం సభ్యులు రామచంద్రరెడ్డి, నాగిరెడ్డిపేట్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇమామ్, యూత్ అధ్యక్షులు శ్రీరాంగౌడ్, మండల సీనియర్ నాయకులు షాహిద్ పాషా, ఫారూఖ్ సాబ్, సురేందర్‌గౌడ్, లచ్చగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులు నిల్

నవతెలంగాణ-పిట్లం
మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఎలాంటి ఫిర్యాదులు రాలేదని తహసీల్దార్ వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నప్పటికీ ప్రజల నుంచి ఫిర్యాదులు రాకపోవడం బాధాకరమన్నారు. భూసమస్యలతో పాటు ఇతరాత్ర సమస్యలపై స్పందించడానికి ఆయాశాఖల అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరవుతున్నప్పటికీ వారి సేవలను ప్రజలు వినియోగించుకోవడం లేదని అన్నారు. ప్రజా సమస్యలపై నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కమలాకర్, ఎంపీఓ యాదగిరి, వ్యవసాయాధికారిని కమల, ఐసిడిఎస్ పిట్లం సెక్టార్ సూపర్‌వైజర్ రేణుక, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మద్నూర్ అంగట్లో అన్నీ పిరమే

- పావు కిలో రూ.30-40.. • కిలో రూ.100పైనే


మద్నూర్ అంగడి..

నవతెలంగాణ-మద్నూర్
మండల కేంద్రంలో ప్రతి సోమవారం జరిగే అంగట్లో అన్ని రకాల కూరగాయలు పిరమే ఉంటున్నాయని పేదలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీరకాయ, వంకాయ ఇలా ఏ రకం కూరగాయలు కొనుగోలు చేసినా.. పావుకిలోకు రూ.30 నుంచి 40 వరకు ధర ఉండగా.. కిలో కొంటే రూ.100 ఆపైనే ఉంటున్నాయి. ఒక్క టమాట మాత్రమే రూ.50 నుంచి 60 కిలో విక్రయిస్తున్నారు. మద్నూర్ అంగట్లో ఏ వారం కొన్నా.. అవే రేట్లు ఉంటున్నాయని కొనుగోలుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు పెట్‌సంగెం క్రీడాకారులు


ఎంపికైన క్రీడాకారులు

నవతెలంగాణ-గాంధారి
మండలంలోని పెట్‌సంగెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి అండర్ 17 వాలీబాల్ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెట్‌సంగెంకు చెందిన బాణోత్ ఉష, కొర్రి సృజన ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుమారస్వామి తెలిపారు. ఈ నెల 19న కామారెడ్డి జిల్లా కేంద్రాల్లో జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ క్రీడల్లో ఎల్లారెడ్డి జోన్ నుంచి ప్రాతినిధ్యం వహించి మొదటి స్థానం సాధించారు. దీంతో నిర్వాహకులు వీరిద్దరినీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాస్థాయికి ఎంపిక చేశారు. ఆదివారం జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో కామారెడ్డి జిల్లా నుంచి పోటీపడిన వీరు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 28 నుంచి ఉమ్మడి కరీంనగర్‌లోని బెల్లపల్లిలో జరిగిన పోటీలకు నిజామాబాద్ జిల్లా కేంద్రానికి ప్రాతినిధ్యం వహిస్తారని వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికవడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

- జానకంపేట సహకార సంఘం అధ్యక్షులు మిద్దె నరేందర్
- తహసీల్దార్‌కు వినతి


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-ఎడపల్లి
వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జానకంపేట్ చైర్మన్ మిద్దె నరేందర్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో తహసీల్దార్ ధన్వాల్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన వెంట రైతులు తదితరులున్నారు.

అధికారులు సమయపాలన పాటించాలి

- బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి


మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్
మండలంలోని పలు శాఖలకు చెందిన అధికారులు సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయాన్ని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అధికారులుందరూ సమయానికి కార్యాలయానికి వచ్చి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను త్వరగా పూర్తి చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. అనంతరం మండలంలోని కాస్లాబాద్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాలను వద్ద రైతులు ఆరబెట్టిన వరిధాన్యాన్ని పరిశీలించారు. వరి ధాన్యాన్ని సకాలంలో వరి కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురావాలని ఆమె రైతులకు సూచించారు. అనంతరం వడ్లం గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని సంబంధించిన విషయాలను అడిగి ఆమె తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ప్రధానోపాధ్యాయులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో దశరథ్, ప్రత్యేక అధికారి కిషన్, ఇన్చార్జ్ ఎంపిడిఓ లక్ష్మీకాంతరెడ్డి, వ్యవసాయ అధికారి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

దోమలు వృద్ధి చెందకుండా చర్యలు చేపట్టాలి

- జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్


వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న మలేరియా అధికారి తుకారాం రాథోడ్

నవతెలంగాణ-బోధన్
నివాస ప్రాంతాలలో దోమలు వృద్ధి చెందకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ వైద్య సిబ్బందికి సూచించారు. సోమవారం ఆయన బోధన్ అర్బన్ పీహెచ్‌సీని సందర్శించారు. దోమల వలన వ్యాధులు ప్రబలకుండా దోమలను నిర్మూలించే విధానంపై ఆయన వైద్య సిబ్బందికి వివరించారు. బోధన్‌లోని పలు కాలనీలలో సందర్శించి పరిసరాలను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వ ఉండే ప్రదేశాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని స్థానికులకు సూచించారు. డెంగీ, మలేరియా రాకుండా నివారణ మార్గాలను వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి జ్వరంతో బాధపడుతున్న రోగుల వివరాలను తెలుసుకున్నారు. జ్వరంతో బాధపడుతున్న వారికి తప్పకుండా ల్యాబ్‌టెస్ట్‌లు చేయాలని సంబంధిత వైద్య సిబ్బందికి ఆదేశించారు. అనంతరం బస్తీ దావఖానాలో పాన్‌గల్లీ, రాకాసిపేట ఆశావర్కర్లకు, ఏఎన్ఎంలకు, సూపర్వైజర్లకు సమావేశం నిర్వహించి దోమల వలన కలిగే వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. హెల్త్ స్టాఫ్ ఇంటింటికి వెళ్లి జర సర్వే నిర్వహించాలని, స్కూల్, హాస్టల్‌ను సందర్శించి వివరాలు సేకరించాలన్నారు. ఏడీస్లా దోమ లార్వా సర్వేను ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలను పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఉప వైద్యాధికారి డాక్టర్ సమతా, సూపర్‌వైజర్ నిర్మల ఉన్నారు.

నాణ్యమైన చేప పిల్లల పంపిణీ

- ఈ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే
- కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు మోబిన్‌ఖాన్


చేపపిల్లను పంపిణీ చేస్తున్న పలువురు

నవతెలంగాణ-రెంజల్
నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు మోబిన్ ఖాన్ స్పష్టం చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలానికి చేపపిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ ఏడాది చేపపిల్లల సైజులను పెద్దవిగా ఉండే విధంగా మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి అధికారులతో సమీక్షించి మత్స్యకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలివ్వడంతో నాణ్యమైన చేపపిల్లలను పంపిణీ చేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని మత్స్య సహకార సంఘం ఏడి ఆంజనేయస్వామి, తహసీల్దార్ శ్రావణ్ కుమార్, ఇంచార్జ్ మండల వ్యవసాయ అధికారి సిద్ధి రామేశ్వర్, ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీనివాసులు ప్రారంభించారు. మండలానికి 11 గ్రామపంచాయతీలలోనున్న 24 చెరువులకు గానూ ఆరు లక్షల ఐదువేల చేప పిల్లలను పంపిణీ చేసినట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు జి.సాయిరెడ్డి, జావీద్ ఉద్దీన్, ధనుంజయ్, ఇంద్రారెడ్డి, డైరెక్టర్ కురుమే శ్రీనివాస్, అంజయ్య, సాయిబాబాగౌడ్, గ్రామ కార్యదర్శి రాజేందర్‌రావు, మాజీ సర్పంచ్ రమేష్ కుమార్, బొడిగ రవి, గైని సాయిలు, లోక కృష్ణ, సోషల్ మీడియా కన్వీనర్ సల్మాన్, రజాక్, దగ్గుల శ్రీకాంత్ మండలంలోని మత్స్య సహకార సంఘం నాయకులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

ప్రజావాణికి అధికారుల డుమ్మా

- తహసీల్దార్‌తో పాటు మరో ఇద్దరే హాజరు


హాజరైన మూడు శాఖల అధికారులు

నవతెలంగాణ-మద్నూర్
ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం మండల కేంద్రాల్లోని తహసీల్దార్ అధ్యక్షతన తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం చేపడుతుంది. జిల్లా కేంద్రం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజా సమస్యల దరఖాస్తులపై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో సమస్యల పట్ల కలెక్టర్ మాట్లాడేందుకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రజావాణి కొనసాగించే కార్యక్రమానికి మద్నూర్ మండలంలో సంబంధిత శాఖల అధికారులు డుమ్మా కొడుతున్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తహసీల్దార్ ఎండి ముజీబ్, మండల ఇన్చార్జి ఎంపీడీవో, మండల పంచాయతీ అధికారి వెంకట నరసయ్య, అదేవిధంగా హెల్త్‌డిపార్ట్‌మెంట్ తప్పా ఏ ఒక్క అధికారి ప్రజావాణిలో కనిపించలేకపోవడంతో ప్రజలు అవాక్కయ్యారు. ప్రజావాణికి వివిధ శాఖల అధికారుల హాజరు కాకపోవడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేశారు.

మంధర్నాలో అస్తవ్యస్తంగా పారిశుధ్యం


నివాసం మధ్య నిలిచిన మురికి నీరు

నవతెలంగాణ-బోధన్
సాలూర మండలం మంధర్న గ్రామంలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. మురికి నీరు నివాసాల మధ్య నిలిచిపోవడంతో స్థానికుల ఇబ్బందులు పడుతున్నారు. ఓ కాలనీలో రోడ్డుపైనే మురికినీరు నిలిచిపోయింది. మరోచోట మురికి నీరు చిత్తడిగా మారింది. దాంతో దోమలు పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు వాపోయారు. అయినా పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రత్యేక అధికారి పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌ను వివరణ కోరగా మురికి కాలువల నిర్మాణం సరిగాలేక ఇబ్బందులవుతున్నాయని తెలిపారు. పంచాయతీలకు నిధులు మంజూరు కాగానే సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. రెండు రోజుల్లో మురికినీరు లేకుండా చర్యలు చేపడతామని గ్రామ ప్రత్యేక అధికారి గంగావేణి తెలిపారు.

పోలీసుల సేవలు మరువలేం

- బోధన్ ఏసీపీ శ్రీనివాస్

నవతెలంగాణ-ఎడపల్లి
పోలీసుల సేవలు మరువలేమని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. సోమవారం పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఎడపల్లి పోలీస్ స్టేషన్లో అమరులైన పోలీస్ అధికారులకు, సిబ్బంది చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసి అమరులైన పోలీస్ అమర వీరులకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బోధన్ రూరల్ సీఐ విజయ్‌బాబు, ఎడపల్లి ఎస్ఐ వంశీకృష్ణరెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ముత్తూట్ మినీ బ్రాంచ్ ప్రారంభం

- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణీ


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న పలువురు

నవతెలంగాణ-గాంధారి
మండల కేంద్రంలో ప్రజల సౌకర్యార్థం ముత్తూట్ సంస్థ వారు మండల కేంద్రంలో ముత్తూట్ మినీ బ్రాంచ్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముత్తూట్ మినీ బ్రాంచ్‌ను సంతోష్ కుమార్ జోనల్ మేనేజర్ రాజు ముప్పాల రీజినల్ మేనేజర్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల ప్రజల సౌకర్యార్థం ఇక్కడ మినీ బ్రాంచ్‌ను ప్రారంభించామని తెలిపారు. ముత్తూట్ మినీ బ్రాంచ్ సేవలు మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం మండల కేంద్రంలోని దుర్గానగర్ కాలనీలో గల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ పవన్ కుమార్, సిబ్బంది, వ్యాపారవేత్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తక్షణమే సమస్యల పరిష్కారానికి శ్రీకారం


ప్రజావాణికి హాజరైన వివిధ శాఖల అధికారులు

నవతెలంగాణ-నిజాంసాగర్
ప్రజావాణి కార్యక్రమానికి మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ బిక్షపతి మాట్లాడుతూ.. ప్రజావాణికి అందిన ఫిర్యాదులను వెంటనే మండల కేంద్రంలో పరిష్కరించడానికి అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యారని ఆయన అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రజావాణిలో ఎవరైనా ఫిర్యాదు చేస్తే ఆ ఫిర్యాదును ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అప్పుడే మండల స్థాయి అధికారులకు అందిస్తారని ఆయన అన్నారు. వాటిని ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల వారిగా అధికారులందరూ కూడా ఫిర్యాదులను సేకరించి వాటిని తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ అనిత, మండల వ్యవసాయ శాఖ అధికారి అమర్ ప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుమలత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కళాశాలలో తల్లిదండ్రుల సమావేశం


సమావేశంలో హాజరైన తల్లిదండ్రులు

నవతెలంగాణ-సదాశివనగర్
మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థుల తల్లిదండ్రులతో సోమవారం అధ్యాపకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎండి అజ్మహల్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులకు జరుగుతున్న ఇబ్బందులపై గైరహాజరవుతున్న విద్యార్థుల గురించి చర్చించారు. విద్యార్థుల స్థానిక ప్రదేశాల నుంచి కళాశాలకు రవాణా సౌకర్యం (బస్సుల)గురించి చర్చ జరిగింది. అలాగే విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి పెరిగే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వసతుల గురించి విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించారు. విద్యార్థుల పరీక్ష ఫలితాలు సాధించిన విజయాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రకాష్, మల్లయ్య, లక్ష్మి, చంద్రశేఖర్, రాజేందర్, చందు, హసీనా, శంకర్, నాగశేఖర్, గౌతమ్ బుద్ధ, సునీత, రాజు, లింబవ్వ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ముగ్గురికి జైలుశిక్ష

నవతెలంగాణ-బోధన్
బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలలో ముగ్గురు వ్యక్తులు మద్యం సేవించి ద్విచక్ర వాహనంపై వస్తున్న ముగ్గురిని పట్టణ సీఐ వెంకటనారాయణ పట్టుకుని బోధన్ కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి శేషతల్ప సాయి వారికి ఒక రోజు జైలు శిక్ష విధించి, ఒక్కొక్కరికి రూ.1000 రూపాయల చొప్పున జరిమానా విధించినట్లు సీఐ వెంకటనారాయణ తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా మద్యంతాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని సీఐ వెంకటనారాయణ హెచ్చరించారు. అలాగే డయల్ 100కు కాల్ చేసి పోలీసుల సమయాన్ని నష్టం కలిగించే విధంగా ప్రవర్తించిన ఓ వ్యక్తిని పట్టణ సీఐ వెంకటనారాయణ కోర్టులో హాజరుపరచగా అతనికి ఒక రోజు జైలు శిక్ష విధించినట్లు ఆయన తెలిపారు. డయల్ 100 కాల్‌ను దుర్వినియోగం చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

టేకుదుంపలు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న టేకుదుంపలు

నవతెలంగాణ-రామారెడ్డి

అక్రమంగా అడవి నుండి తరలించిన టేకు దుంపలను సోమవారం అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సెక్షన్ అధికారిణి జయశ్రీ వివరాల ప్రకారం... గిద్ద అడవి ప్రాంతం నుండి టేకు దుంపలు కొట్టి, అక్రమంగా గ్రామ శివారు లోకి తరలించగా, నమ్మదగిన సమాచారం మేరకు ఫారెస్ట్ అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని టేకు దుంపలను స్వాధీనం చేసుకున్నారు. కన్నాపూర్ నర్సరీకి తరలించి విచారణ చేపట్టామని, కేసు నమోదు చేసి బాధితులను గుర్తించి కేసు నమోదు చేస్తామని తెలిపారు. అడవిలో చెట్లను నరికినా, ధ్వంసం చేసినా కేసు నమోదు చేసి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీడీవో లక్ష్మారెడ్డి..



ఎమ్మెల్యేను కలిసిన్న ఎంపీడీవో

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టిన లక్ష్మారెడ్డి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. మండలంలో ఉన్న సమస్యలను వివరించారు ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ఎంపీడీవో లక్ష్మారెడ్డికి సూచించారు. ఆయన వెంట రూరల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి ఉన్నారు.

పట్టణంలో వీధి కుక్కల పట్టివేత



కుక్కలను పటుకున్న మున్సిపల్ అధికారులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో వీధి కుక్కల బెడద తీవ్రంగా పెరిగిపోయింది. వీధి కుక్కలు పలువురుని గాయపరిచిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఇటీవల పలువురు బాధితులు మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు కూడా చేశారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 23వ వార్డులో కుక్కలను పట్టుకున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య అయ్యప్ప శ్రీనివాస్ తెలిపారు. వీధి కుక్కలకు హానికలగకుండా జిల్లా కేంద్రంలోని ఏబిసి సెంటర్ తీసుకువెళ్లి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసి మళ్లీ పట్టుకున్న చోటే విడిచిపెట్టనున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని పట్టణంలోని 36 వార్డుల్లో చేపడతామని మున్సిపాలిటీ సిబ్బందికి ప్రజలందరూ సహకరించాలని చైర్ పర్సన్ కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ వరలక్ష్మీ లింబాద్రి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, పర్యావరణ ఇంజనీర్ పూర్ణమౌళి, సిబ్బంది తదితరులున్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థికి సన్మానం



విద్యార్థిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి ఆదిల్ అండర్-17 బాలుర విభాగంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కనక గంగాధర్ తెలిపారు. ఆదివారం జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆదిల్, రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. పాఠశాల విద్యార్థి ఆదిల్, రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సోమవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్వప్న, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఆనంద్ ఆదిల్‌ను అభినందించి, మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. క్రీడల్లో రాణించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఉపాధ్యాయ బృందం సభ్యులు శుభాశీస్సులు అందజేశారు.

సిపిఐ(ఎం) మండల నూతన కమిటీ ఎన్నిక



ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

నవతెలంగాణ-నవీపేట్

సిపిఐ(ఎం) పార్టీ నవీపేట్ మండల కార్యదర్శిగా నాయక్ వాడి శ్రీనివాస్‌ను మండల మహాజన సభలో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులుగా రాజశేఖర్, యాదగిరి, రమాదేవి, సావిత్రి, దేవేందర్ సింగ్, ఆంజనేయులు, షేక్ మహబూబ్, ఒడ్డెన్నను ఎన్నుకున్నారు. భవిష్యత్తులో ప్రజాసమస్యలపై పార్టీ సభ్యులతో కలిసి పోరాటాలు చేస్తామని నాయక్ వాడి శ్రీనివాస్ అన్నారు.

ప్రజావాణికి 82 ఫిర్యాదులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 82 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థినిని మంత్రగాడి దగ్గరికి తీసుకెళ్లిన వారిపై చర్యలు తీసుకోండి

మాక్లూర్ కేజీబీవీలో 6వ తరగతి చదువుతున్న దళిత విద్యార్థినిని మంత్రగాడి దగ్గరికి తీసుకెళ్లిన టీచర్ గౌతమిరెడ్డిపై, ఇందుకు అనుమతించిన ఎస్ఓపై బాలికల సంరక్షణ చట్టం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాల ప్రకారం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్‌యు. ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్ మాట్లాడుతూ... మాక్లూర్ కేజీబీవీలో సోషల్ టీచర్‌గా పనిచేస్తున్న గౌతమిరెడ్డి తన బంగారు గొలుసు పోయిందని విద్యార్థినిలనందరినీ భయభ్రాంతులకు గురిచేయడం బాధాకరమన్నారు. ఎస్ఓ. సహకారంతో నిజామాబాద్, మాలపల్లిలో గల ఫకీరు దగ్గరికి తీసుకు వెళ్లి మంత్రాలు (అంజనం) చేయించడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగేష్, నసిర్, సృజన్, సంతోష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టుల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి

- హైకోర్టు న్యాయమూర్తులు
- వర్చువల్ విధానంలో జడ్జిల గృహ వసతి నిర్మాణ పనులకు శంకుస్థాపన



కంఠేశ్వర్ -



బోధన్‌లో..

నవతెలంగాణ-కంఠేశ్వర్/బోధన్

న్యాయస్థానాలలో విధులు నిర్వహిస్తున్న న్యాయాధికాలకు, న్యాయస్థానాలు మౌలిక వసతులు కల్పించడమే ముఖ్యమని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు కాసోజు సురేందర్, లక్ష్మినారాయణ అలిశెట్టి, వినోద్ కుమార్ తెలిపారు. నిజామాబాద్, బోధన్ కోర్టు ప్రాంగణాలలో న్యాయాధికారుల కోసం నూతనంగా నిర్మించనున్న గృహ వసతి నిర్మాణాలకు వారు వర్చువల్ విధానంలో శంకుస్థాపన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తొలుత నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల స్వాగతోపన్యాసం చేసిన అనంతరం హైకోర్టు న్యాయమూర్తులు న్యాయవాదులు, న్యాయ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మినిస్ట్రేషన్ జడ్జి జస్టిస్ కాసోజు సురేందర్ మాట్లాడుతూ నిజామాబాద్, బోధన్ కోర్టుల ప్రాంగణాలలో న్యాయాధికాలుకు అదే ప్రాంగణాలలో అందుబాటులో ఉండే విదంగా గృహ సముదాయాలకు శంకుస్థాపనకు శ్రీకారం చుట్టడం మౌలిక వసతుల కల్పనలో ఒకమెట్టుగా ఆయన అభివర్ణించారు. నిజామాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో లిఫ్ట్ పునర్నిర్మాణంకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.

నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ దీర్ఘకాలంగా శిథిలావస్థకు చేరిన ఓల్డ్ క్వార్టర్స్ స్థానంలో నూతనమైన క్వార్టర్ నిర్మించుకోబోవడం శుభసూచకమని అన్నారు. లిఫ్టలను మంజూరు చేసిన హైకోర్టు న్యాయమూర్తులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఓల్డ్ విద్యాశాఖ కార్యాలయ స్థలాన్ని జిల్లాకోర్టు అవసరాలకు కేటాయించే విదంగా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న న్యాయాధికాలుకు సౌలభ్యకరంగా ఉండే విధంగా న్యాయాధికాల నూతన భవన నిర్మాణాలు ఉంటాయని ఆశించారు. కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జిలు కనక దుర్గ, శ్రీనివాస్ ,సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబు ,జూనియర్ సివిల్ జడ్జిలు కుష్బు, గోపికృష్ణ, చైతన్య, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వసంథ్ రావు, ఉపాధ్యాక్షుడు రాజు, బార్ ప్రతినిధులు దీపక్, శ్రీకాంత్, సురేష్, కవిత , పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేశ్వర్‌రెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేధార్, సీనియర్ న్యాయవాదులు మధుసూదన్ రావు,ఆకుల రమేష్,ఆశా నారాయణ, మానిక్ రాజు రవిప్రసాద్ బాను తదితరులు పాల్గొన్నారు.

బోధన్ : బోధన్‌లో నిర్వహించిన కార్యక్రమం వీక్షణకు బోధన్ అదనపు జిల్లా జడ్జి కోర్టులో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అనంతరం రాకాసిపేట్‌లో గల నిర్మాణ స్థలంలో స్థానిక న్యాయమూర్తుల ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోధన్ అదనపు జిల్లా జడ్జి రవికుమార్, సీనియర్ సివిల్ జడ్జ్ అజయ్ కుమార్, ఇంచార్జ్ మేజిస్ట్రేట్ హరికుమార్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శేషాతల్ప సాయి, బోధన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పోశెట్టి, బోధన్ ఏసీపీ శ్రీనివాస్, పబ్లిక్ ప్రాసిక్యూటర్, జి. శ్యామరావు, ప్రభుత్వ న్యాయవాదులు గౌశుద్దీన్, బొగ్గుల రవీందర్, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు,ఎస్ ఎస్ ఆర్ కోటేశ్వరరావు, అఫ్సర్ పాషా, న్యాయవాదులు నర్సింహారెడ్డి, గోపాల్ రెడ్డి, సంగం తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి హార్మోన్లు ప్రధానం

- మండల ఆరోగ్య విస్తరణ అధికారి శంకర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

హార్మోన్లు ఆరోగ్యానికి చాలా ప్రధానమైనవని ముఖ్యమైనవని, అవి రక్తపోటు, శరీర ఉష్ణోగ్రత, హృదయ స్పందన రేటును నియంత్రిస్తాయని మండల అరోగ్య విస్తరణ అధికారి వై. శంకర్ అన్నారు. ప్రపంచ అయోడిన్ లోప రుగ్మ నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం ఇందల్ వాయి మండల కేంద్రంలోని తిర్మన్‌పల్లి గ్రామంలో గల తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ అయోడిన్ లోపం వల్ల వచ్చే వ్యాధుల గురించి వివరించారు.

థైరాక్సిన్ వంటి థైరాయిడ్ హార్మోన్ల ఉత్పత్తిని పెంచడానికి థైరాయిడ్ గ్రంధి అయోడిన్‌పై ఆధారపడుతుందని పేర్కొన్నారు. ఈ హార్మోన్లు ఆరోగ్యానికి చాలా ముఖ్యమని అన్నారు. అయోడిన్ లేకపోవడం థైరాయిడ్ గ్రంధి విస్తరణకు కూడా కారణం కావచ్చని, ఈ పరిస్థితిని గాయిటర్ అని కూడా అంటారన్నారు. జీవక్రియ నేరుగా థైరాయిడ్ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుందని సూచించారు. అయోడైజ్డ్ ఉప్పు ఎముక, మెదడు అభివృద్ధిలో సహాయపడటమే కాకుండా, పుట్టబోయే బిడ్డ యొక్క మానసిక, శారీరక ఎదుగుదలను, ప్రభావితంచేసే క్రెటినిజంతో పోరాడటానికి కూడా సహాయపడుతుందని వివరించారు. హాస్టల్లో కచ్చితంగా వాడాలని సిబ్బందికి సూచించారు. పుట్టిన తర్వాత, క్రెటినిజం వల్ల మాటలు, వినికిడి శక్తి కోల్పోవడం తోపాటు పిల్లల శరీర కదలికలపై ప్రభావం చూపుతుందని స్పష్టం చేశారు. గర్భిణీ స్త్రీలలో సమతుల్య అయోడిన్ స్థాయి కూడా గర్భస్రావాలు, హైపోథైరాయిడిజం నిరోధించడంలో సహాయ పడుతుందని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మ ,స్టాఫ్ నర్స్ స్రవంతి, ఆరోగ్య సిబ్బంది శారదా, భానుప్రియ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మొద్దునిద్రలో జిల్లా ప్రభుత్వ మెడికల్ ఆసుపత్రి యంత్రాంగం



నవతెలంగాణ-మోపాల్

నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ మెడికల్ ఆసపత్రి యంత్రాంగం తన వెబ్సైట్లో ఏ నెంబర్ ఉందో.. లేదో చూసుకోలేనంత నిస్సాయస్థితిలో ఉంది. ఎవరైనా అభాగ్యులు ఆ సైట్ ఓపెన్ చేసి ఫోన్ చేద్దాం అనుకుంటే పెద్ద పొరపాటు చేసినట్టే. సదరు వెబ్‌సైట్‌లో ఉన్న నెంబర్‌కు ఫోన్ చేస్తే నగరంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి వెళ్తుంది. ఇంతకంటే దౌర్భాగ్యం ఇంకేమైనా ఉందా అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆ నంబర్ మార్చి సరైన జిల్లా హాస్పిటల్ నెంబర్ ను వెబ్సైట్లో పెట్టాలని మొద్దు నిద్ర నుండి బయటకు రావాలని కోరుతున్నారు.

గర్భిణులు సరైన ఆహారం తీసుకుంటేనే రుగ్మతలు దూరం

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ మానసిక దివ్యాంగుల పాఠశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సంక్షేమ అధికారిని రసూల్ బి మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రవితేజ హాజరయ్యారు.ఈ సందర్భంగా రసూల్ బి మాట్లాడుతూ .. గర్భిణిగా ఉన్నప్పుడు జాగ్రత్తలు పాటించడంతో పాటు సరైన ఆహార పదార్థాలు తీసుకుంటే ఎలాంటి రుగ్మతలు లేకుండా పిల్లలు జన్మిస్తారని అన్నారు. అనుకోని సందర్భంలో శిశువులు మానసికంగా శారీరకంగా రుగ్మతలతో జన్మిస్తే వారిని చిన్నచూపు చూడడం వారి గురించి పట్టించుకోకపోతే మానసిక ఒత్తిడికి గురవుతారని తల్లిదండ్రులు గ్రహించాలని సూచించారు. మానసిక వైద్య నిపుణులు రవితేజ మాట్లాడుతూ పిల్లలు మానసిక దివ్యంగులైనప్పటికీ మామూలుగా ఉన్నప్పటికీ తల్లిదండ్రులు వారి ప్రవర్తన గమనించి ప్రేమతో మార్చుకునే వారి విధానంలో వెళ్లి వారు చేస్తున్న తప్పును తెలుసుకునేలా చేయడం ద్వారా మీ పిల్లల భవిష్యత్ బంగారు మాయంగా తీర్చిదిద్దడం సాధ్యమని వారు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులను సన్మానించారు. కార్యక్రమంలో స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ కార్యదర్శి ఎస్. సిద్దయ్య, దివ్యాంగుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, సోషల్ వర్కర్ సంధ్య, స్నేహ సొసైటీ సిబ్బంది, మానసిక దివ్యంగా, అంధ విద్యార్థులు పాల్గొన్నారు.

అకాల వర్షం.. తడిసిన వరి

నవతెలంగాణ-సిరికొండ

అకాల వర్షాల కారణంగా ఆరబోసిన వరి పంట తడిసిపోయింది. మండలం పలు గ్రామాల్లో సోమవారం వర్షం పడటంతో చేతికందిన పంట తడవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం చినుకులు రావడంతో ఆరబెట్టిన వడ్లు మొలకలు వస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలు తొందరగా ఏర్పాటు చేసి వడ్ల కొనుగోలును పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-ఆర్మూర్

ఆలూరు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యందు సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ తంబూరి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతుకు మద్దతు ధర వారికి సన్న రకానికి 2300, దొడ్లకు 2320 రూపాయలు కేటాయించిందని ప్రభుత్వం కేటాయించిన 33 రకాల సన్నాలకు 500 బోనస్ అదనంగా పొందాలని తెలిపారు. దళారులకు పంటను అమ్మి మోసపోవద్దని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కెర విజయ్, వీడీసీ అధ్యక్షులు ముత్యం, వైస్ చైర్మన్ చేపూర్ రాజేశ్వర్ ,సంఘం డైరెక్టర్లు బార్ల సంతోష రెడ్డి, కళ్లెం సాయిరెడ్డి, బోజారెడ్డి, కార్యదర్శి తొర్తి మల్లేష్, సిబ్బంది, దేవరాజ్, గంగారం, రైతులు పాల్గొన్నారు.

పశువులకు ఎఫ్ఎండి వ్యాక్సినేషన్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని తొర్లికొండ గ్రామంలో 102 ఆవులు, 384 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్టు మండల ఉప పశువైద్యాధికారి శశికళ తెలిపారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది, గోపాల మిత్రులు, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

టీయుకు న్యాక్ గుర్తింపు కోసం కృషి చేస్తా

- వీసీగా బాధ్యతలు స్వీకరించిన యాదగిరిరావు
- ఘన స్వాగతం పలికి సన్మానించి పలువురు



బాధ్యతలు స్వీకరిస్తున్న వీసీ



పుష్పగుచ్ఛం అందజేస్తున్న టూటా సభ్యులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

యూనివర్సిటీ వనరులను ఉపయోగించుకొని బోధన, బోధనేతర సిబ్బందిని ఉపయోగించుకొని, ఈ ప్రాంత ప్రజా ప్రతినిధుల సహకారంతో న్యాక్ గుర్తింపు తీసుకొచ్చి యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తానని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యాదగిరి రావు అన్నారు.తెలంగాణ యూనివర్సిటీ నూతన వైస్ ఛాన్సలర్‌గా సీనియర్ ప్రొఫెసర్ టి యాదగిరి రావు సోమవారం యూనివర్సిటీ లోని పరిపాలనా భవనం లో వైస్ ఛాన్సలర్ ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు.ఈ కార్యక్రమం అనంతరం వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మక తెలంగాణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా నాపై నమ్మకంతో నియామకం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. యూనివర్సిటికి న్యాక్ గుర్తింపు తీసుకొచ్చి యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. న్యాక్ గుర్తింపు లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలని సూచించారు. ఇదే కాకుండా కాన్వకేషన్ జరిపిస్తానని కాన్వకేషన్ ఏర్పాట్ల విషయమై యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం యాదగిరి తో చర్చించారు. ఆదిలాబాద్ జిల్లాను తెలంగాణ యూనివర్సిటీ విద్యా డివిజన్లో కలపడానికి తనవంతు కృషి చేస్తానని వివరించారు.

పలు విభాగాలనుసందర్శించిన వైస్ ఛాన్సలర్..

నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యాదగిరి రావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం యాదగిరి, ఆడిట్ సెల్ ప్రొఫెసర్ ఘంటా చంద్రశేఖర్ తో కలిసి పరిపాలన భవనం, పరీక్షల విభాగం, అడ్మిషన్స్ విభాగం, ఎస్టాబ్లిష్మెంట్ సెక్షన్, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ విభాగం, ఎన్ఎస్ఎస్ సేవా విభాగం, ప్రజా సంబంధాల విభాగం, ఆడిట్ సెల్‌తో కళాశాలల బిల్డింగులు, లైబ్రరీని సందర్శించి వివరాలను అడిగి తెలుసుకుని సిబ్బందికి పలు సూచనలు అందించారు.

పలు సంఘాల సన్మానం..

నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి యాదగిరిరావును తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్(టూటా), కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్, పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్, అఫ్లియేటెడ్ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్, నాన్-టీచింగ్ అసోసియేషన్, ఔట్సోర్సింగ్ అసోసియేషన్ తో పాటు పలువురు బొకే శాలువాలతో ఘన సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్, కంట్రోలర్, ఆడి సెల్ డైరెక్టర్, డీన్స్, హెడ్స్, చైర్మన్ బిఓఎస్ ల తో పాటుగా టీచింగ్, నాన్ టీచింగ్, అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

వీసీకి సన్మానం

తెలంగాణ యూనివర్సిటీలో నూతనంగా వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ టి యాదగిరిరావును తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో (టూటా) అధ్యక్షులు డాక్టర్ ఏ. పున్నయ్య, ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోహన్ బాబు, కోశాధికారి డాక్టర్ నాగరాజు, ఉపాధ్యక్షులు డాక్టర్ రాజేశ్వరి కార్యదర్శులు డాక్టర్ బాలకిషన్ డాక్టర్ నీలిమ, డాక్టర్ పాత నాగరాజు, డాక్టర్ జమీల్ అహ్మద్, డాక్టర్ మహేందర్ రెడ్డి, ప్రొఫెసర్ కనకయ్య, ప్రొఫెసర్ విద్యావర్ధిని డాక్టర్ స్వప్న, డాక్టర్ లలిత, డాక్టర్ హరిత, డాక్టర్ రమణాచారి, డాక్టర్ శిరీష, డాక్టర్ ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
మంగళవారం | అక్టోబర్ 22, 2024 | www.navatelangana.com

అర్ధరాత్రి విద్యుత్ అంతరాయం

- స్పందించి..

విద్యుత్ పునరుద్ధరించిన అధికారులు

నవతెలంగాణ-గాంధారి

మండలంలో గల పలు గ్రామాలకు ఆకాల వర్షంతో ఉత్తనూర్ 33 కెవి లైన్లో అంతరాయం ఏర్పడింది. వెంటనే అధికారులు స్పందించి వర్షం కారణంగా అటువైపుగా బైకులు వెళ్లకపోవడంతో కాలినడకన 2 కిలోమీటర్లు వెళ్లి అర్ధరాత్రి 33 కెవి ఇన్సులేటర్ మార్చేసి విద్యుత్‌ను పునరుద్ధరించారు. ఈ సమయంలో ఎల్లారెడ్డి డిఈ విజయ సారధి ఆధ్వర్యంలో ఏడిఈ మల్లేష్, ఏఈ లక్ష్మణ్‌తో పాటు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు. వీరిని కామారెడ్డి ఎస్ఈ రమేష్‌బాబుతో పాటు గ్రామాల ప్రజలు వీరికి అభినందనలు తెలిపారు.



అర్ధరాత్రి మరమ్మతులు చేపడుతున్న దృశ్యం

ఎంబ్రాయిడింగ్ మిషన్ అందజేత

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని ధూపల్లి గ్రామంలో సోమవారం న్యూ ఎంటర్ప్రైజెస్ కింద ఎంబ్రాయిడింగ్ మిషన్ అందజేసినట్టు ఏపీఎం చిన్నయ్య పేర్కొన్నారు. బ్యాంకాక్ బరోడా బ్యాంక్ మేనేజర్ ఆరులక్షల రూపాయల వ్యయంతో ఈ మిషన్ అందజేసినట్టు చిన్నయ్య తెలిపారు. ఈ మిషన్‌తో పాటు, క్లాత్ మర్చంట్, బ్యాంగిల్ స్టోర్ ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు లసింగారి లక్ష్మి, మాధవి, సీసీలు భాస్కర్, శ్యామల, శివకుమార్, రాజయ్య, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



ఎంబ్రాయిడింగ్ మిషన్ అందజేస్తున్న దృశ్యం

పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి



ఎల్లారెడ్డి : అమరవీరులకు నివాళులర్పిస్తున్న పోలీసులు



పెద్దకొడప్‌గల్‌లో..



బిచ్కుందలో..

- పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం
- నివాళి అర్పించిన పోలీసులు, సిబ్బంది

నవతెలంగాణ-విలేకరుల బృందం

రెంజల్ : మనో నిగ్రహముతో విధి నిర్వహణలో ఎదురయ్యే ఎన్నో సమస్యలను అధిగమిస్తూ, కుటుంబాలకు దూరమై విధి వికటించి అమరులైన పోలీస్ త్యాగాలు మరువలేనివని పోలీస్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సుదర్శన్ రాజ్ స్పష్టం చేశారు. ఎన్నో ఒత్తిడులను తట్టుకొని తమ విధి నిర్వహణలను నిర్వహించిన పోలీసు మిత్రుల సేవలను ఆయన కొనియాడారు. వారి కుటుంబాలకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

గాంధారి : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్లో గాంధారి ఎస్సై ఆంజనేయులు ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకుని పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అంజనేయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మద్నూర్ : పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని మద్నూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో అమరుల స్తూపానికి ఎస్సై విజయ్ కొండ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ పోలీస్ శాఖ మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పోలీసు అమరుల త్యాగాలు పోలీస్ శాఖ మరువలేని అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

లింగంపేట్ : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద లింగంపేట్ ఎస్సై అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో సంస్మరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అమరులైన పోలీసులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో లింగంపేట్ పోలీసులు ఏఎస్ఐ శంకర్, రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్ : మండల కేంద్రంలో పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని ఎస్సై మహేందర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పాఠశాల విద్యార్థులు, యువకులతో పోలీస్ అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. పోలీస్ స్టేషన్ నుంచి ర్యాలీ మొదలై అంబేద్కర్ చౌరస్తా, తహసీల్దార్ కార్యాలయం వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు, ప్రజల సంరక్షణను బాధ్యతాయుతంగా చేపడుతున్న పోలీసుల సేవలు మరువలేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మహేందర్, సిబ్బంది వెంకట్, శ్రీనివాస్, వాసవి, గోరి, అంజి, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి : పోలీస్ అంటే త్యాగానికి, సేవలకు ప్రతీకని, విధి నిర్వహణలో దేశ ప్రజల కోసం ఎంతటి త్యాగానికైనా వెనకాడబోరని ఎల్లారెడ్డి సిఐ రవీందర్ నాయక్ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని పోలీస్‌స్టేషన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ అమర వీరులకు నివాళులు అర్పించి, వారి త్యాగాలను స్మరించుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు పాటుపడుతూ ప్రజా శ్రేయస్సు కోసం పరితపిస్తారని, పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని అన్నారు. కార్యక్రమంలో ఎస్సై మహేష్, పలువురు పోలీసులు, వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బిచ్కుంద : ప్రజలు ప్రశాంతంగా జీవించడానికి శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు ఎండనక వాననక కష్టపడి పనిచేస్తూ రాత్రి పగలు తేడా లేకుండా తమ విధులను నిర్వహిస్తూ విధి నిర్వహణలో తన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించే ఏకైక ఉద్యోగం పోలీస్ ఉద్యోగమని ఎస్ఐ మోహన్ రెడ్డి అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బిచ్కుంద మండల కేంద్రంలో పోలీస్ సిబ్బంది విద్యార్థులతో కలిసి పోలీస్ అమర్ వీరులకు జోహార్ అంటూ ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఎస్ఐ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. పోలీసులు తమ విధి నిర్వహణలో భాగంగా సంఘ విద్రోహుల చేతిలో వీరమరణం పొందిన పోలీసులను స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ రాత్రనకా పగలనకా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ ఈ సందర్భంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్, కానిస్టేబుళ్లు పాండురంగ్, నదీమ్, జీవన్, అర్జున్, రాములు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు ఉన్నారు.

ఒంటరితనం భరించలేక వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-వర్ని(చందూర్)

ఒంటరితనం భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన చందూర్‌లో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. కర్ణాటకలోని బీదర్ జిల్లా చిక్లీ గ్రామానికి చెందిన మాదివాడ్ సంజీవ్ కుమార్ (45) అనే వ్యక్తి భార్య పిల్లలను వదిలి చందూర్ మండలానికి వలసగా వచ్చాడు. చందూర్ గ్రామంలోని ఓ టైలర్ షాప్‌లో టైలరింగ్ పని చేస్తూ జీవించేవాడు. తన యజమాని ఇచ్చిన గదిలో సోమవారం ఉదయం ఇనుప రాడ్డుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తమ్ముడు విజయ్ కుమార్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదవశాత్తు చెరువులో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-పిట్లం

ప్రమాదవశాత్తు చెరువు నీటిలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన గౌరారం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై రాజు కథనం ప్రకారం.. మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన మద్దెల సాయిలు (42) ఈనెల 19న మధ్యాహ్నం రెండు గంటల సమయంలో వాళ్ల కులస్తుని అంత్యక్రియలకు వెళ్లి చెరువులో స్నానం చేద్దామని చెరువులోకి దిగగా ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందాడు. సోమవారం ఉదయం ఏడు గంటలకు గ్రామస్తులు చూసి తల్లి పోచవ్వకు తెలుపడంతో ఆమె పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కాగా మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నట్లు ఆయన వివరించారు.

కల్తీ కల్లు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-దోమకొండ

ముత్యంపేట్ గ్రామంలోని ఎల్లమ్మగుడి వద్ద కల్తీ కల్లు విక్రయిస్తున్న నిర్వాహకులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ దోమకొండ గ్రామ నాయకులు మండల కేంద్రంలోని ఆబ్కారీ కార్యాలయం, మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంజయ్‌రావుకు సోమవారం వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు, గ్రామస్థులు మాట్లాడుతూ.. దోమకొండ మండలంలోని ముత్యంపేట్ గ్రామంలో కల్తీ కల్లు విక్రయించడంతో దోమకొండ గ్రామప్రజలు, యువత అనారోగ్యానికి గురవుతున్నారని, అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కల్లు సేవించి, బానిసలై క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు భూపాల్‌రెడ్డి, నాగరాజు, నరేష్, గ్రామస్తులు బషీరెడ్డి, గంగయ్య, శ్రీనివాస్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ మార్కెట్ యార్డును సందర్శించిన జుక్కల్ ఎమ్మెల్యే



మార్కెట్ యార్డును సందర్శిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మీ కాంతారావు సోమవారం సాయంత్రం ఆకస్మికంగా సందర్శించారు. మార్కెట్ యార్డులో కొనసాగుతున్న సోయా కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే ఆకస్మికంగా సందర్శించడంతో మార్కెట్ కమిటీ అధికారులు, సింగిల్ విండో అధికారులు అవాక్కయ్యారు. మార్కెట్ యార్డులో రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని మార్కెట్ కమిటీ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సింగిల్ విండో కార్యదర్శి జే బాబురావును ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ అధికారులు, సింగిల్‌విండో అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎల్ఐసీ ఏజెంట్ల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న ఎల్ఐసీ ఏజెంట్లు

నవతెలంగాణ-రామారెడ్డి

జిల్లా కేంద్రంలోని జీవిత బీమా కార్యాలయంలో ఎల్ఐసి ఏజెంట్ల సమైక్య ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో సోమవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కొత్త విధానాన్ని రద్దుచేసి, పాత విధానాన్ని కార్పొరేషన్ అమలు చేయాలని, ఏజెంట్ల హక్కులను కాలరాస్తుందని, రాబోయే రోజుల్లో ఏజెంట్లందరూ ఐక్యంగా ఉండి, నిరసన కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొని హక్కుల సాధనకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కదం నారాయణరావు, ప్రదీప్ జైన్, పుట్ట నారాయణ, మోహన్, రాజిరెడ్డి, రాజలింగం, తిరుపతిరెడ్డి, అంజిరెడ్డి, శ్యామ్‌రావు, అంజన్ కుమార్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అంటేనే ప్రజాపరిపాలన

- జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజాపరిపాలన కొనసాగుతుందని జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 10 సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై 9 నెలల్లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధిపై చర్చ చేయడానికి ఎక్కడైనా సిద్ధమని మోహన్‌రెడ్డి సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 4 నెలలు ఎలక్షన్ కోడ్ వచ్చినా.. మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా, 500కు గ్యాస్ సిలిండర్, రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ చేసిన ఘనత రేవంత్‌రెడ్డి ప్రభుత్వానిదేనన్నారు. రూ.25వేల కోట్లు రాళ్ల రప్పలకు, శ్రీశైలం హైవేలకు రైతుబంధు ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీకి దక్కుతుందని 9 సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.332 కోట్లు జిల్లా రైతులకు రుణమాఫీ చేస్తే, 9 నెలల్లో రూ.442 కోట్లు జిల్లా రైతులకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ అని అన్నారు. ఏ పరీక్షలు నిర్వహించిన లీకేజీల ప్రభుత్వం బిఆర్ఎస్ అని అన్నారు. యువతకు సుమారు 50వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత రేవంత్‌రెడ్డి ప్రభుత్వానిదేనన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గిరెడ్డి మహేందర్‌రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అమ్ములు పశుపతి, నాయకులు నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డినాయక్, రత్నాకర్, తూర్పు రాజు, మహమ్మద్ అనీఫ్, బండి ప్రవీణ్, రవి నాయక్, బైరయ్య, చింతకుంట కిషన్, తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లా స్థాయి వాలీబాల్ చాంఫియన్ ఎల్లారెడ్డి జోన్

నవతెలంగాణ-గాంధారి

కామారెడ్డి జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ వాలీబాల్ చాంఫియన్ షిప్‌ను ఎల్లారెడ్డి జోన్ సాధించినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు లక్ష్మణ్ రాథోడ్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాల క్రీడా ప్రాంగణంలో జరిగిన పోటీల్లో 14 సంవత్సరాల విభాగంలో బాలురు, బాలికలు మొదటి స్థానం సాధించగా 17 సంవత్సరాల విభాగంలో కూడా ఎల్లారెడ్డి జోన్ బాలబాలికలు మొదటి స్థానం సాధించారు. కబడ్డి విభాగంలోనూ ఎల్లారెడ్డి జోన్ మూడు ప్రథమ స్థానాలు సాధించినట్లు వారు తెలిపారు. ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్, గాంధారి మండల క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. గెలుపొందిన క్రీడాకారులకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రత్యేకంగా అభినందించారు. క్రీడా ద్వారా ఉద్యోగాలు సాధించుకోవాలని ఫోన్ ద్వారా క్రీడాకారులను సూచించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి జోన్‌కు సంబంధించిన వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పార్టీని పటిష్టపరచాలి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త సమన్వయంతో పార్టీని పటిష్టపరచాలని ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి మండలంలో ఉన్న ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయిలో ఉన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సమిష్టి కృషితోనే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పట్టుసాధించే విధంగా కార్యాచరణ ఉండాలని ఆయన అన్నారు. ఆ దిశగా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా ఉంటూ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతీ గ్రామంలో గత ప్రభుత్వం చేసిన ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని మరింతగా బలపరచాలన్నారు. తమ గ్రామాలలో ప్రభుత్వం ద్వారా మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, కళ్యాణలక్ష్మి చెక్కులు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆధ్వర్యంలో లబ్దిదారులకు అందజేయాలని కోరారు. అనంతరం ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో నాయకులు, కార్యకర్తలు పార్టీకి వ్యతిరేకపరమైన కార్యక్రమాలకు ఎవరు పాల్పడినా ఉపేక్షించేది లేదని ఘాటుగా హెచ్చరించారు.

కనీస వసతులు కల్పించకుంటే ఆమరణ నిరాహార దీక్ష చేస్తాం

నవతెలంగాణ-కామారెడ్డి

బీబీపేట్ మండల కేంద్రంలో గల మహాత్మ జ్యోతిబాపూలే బాలుర హాస్టల్‌లో కనీస వసతులు కల్పించకుంటే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షులు ఆర్.రమేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంజెపి హాస్టల్లో కనీస వసతులు లేవని, కనీస వసతులు కల్పించాలని, కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారి సమస్యల కోసం మాట్లాడాలంటే ఓ కమిటీ ఉండాలని ఆలోచించి విద్యార్థుల తల్లిదండ్రులు ఒక కమిటీగా ఏర్పడి వినతిపత్రాలు, రాస్తారోకోలు, ధర్నాలు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రాజు, దేవరాజు, మొగులయ్య, రాములు, సాయిలు, శ్రీను, దిలీప్, స్వామి, దేవరాజ్, సాయిలు, పాల్, కరుణా, లావణ్య, రోజా, సోనీ, రేఖ, పద్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

పోలీసుల అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలో గల సిద్ధార్థ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఎస్ఐ మల్లారెడ్డి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మల్లారెడ్డి మాట్లాడుతూ.. పోలీసుల అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణం త్యాగం చేసి అమరులైన పోలీసులను స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట ఏఎస్ఐ ఉమేష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పంపిణీ చేసినట్లు పశువైద్యాధికారి డాక్టర్ విక్టర్ పేర్కొన్నారు. సోమవారం రెంజల్ గ్రామంలోని 250 నల్ల జాతి పశువులు, 151 తెల్లజాతి పశువులకు టీకాలను పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ ఆఫీసర్ గంగరాజు, గోపాలమిత్ర యశ్వంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

24న విద్యుత్ చార్జీలు, సబ్సిడీ పైన సమావేశం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి (టిజీఈఆర్‌సి) వారు నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ (టిజిఎన్‌పిడిసిఎల్) ప్రతిపాదించిన 5వ నియంత్రణ కాలానికి 2024-25 సంవత్సరం నుండి 2028-29 సంవత్సరం వరకు డిస్ట్రిబ్యూషన్ వ్యాపారం సమగ్ర ఆదాయ ఆవశ్యకత, వీలింగ్ చార్జీలు, 5వ నియంత్రణ కాలానికి (ఎఫ్‌వై 2024-25 నుండి ఎఫ్‌వై 2028-29 వరకు) రిటైల్ సప్లయి వ్యాపారం సమగ్ర ఆదాయ ఆవశ్యకత, ఆర్థిక సంవత్సరం 2024-25 కి రిటైల్ సరఫరా ధరలు, క్రాస్ సబ్సిడి సర్చార్జి లపై ఈనెల 24 న బహిరంగ విచారణ నిర్వహిస్తారని టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ ఆర్ రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం, కలెక్టరేట్‌లో ఉంటుందని, ఆసక్తి గల విద్యుత్ వినియోగదారులందరు హాజరు కావాలని కోరారు.

పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన విద్యార్థులు

నవతెలంగాణ-సిరికొండ

పోలీస్ అమరవీరుల సస్మరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌ను పాఠశాల, కళాశాల విద్యార్థులు సోమవారం సందర్శించారు. ఎస్ఐ రామ్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ లో భాగంగా పోలీస్ స్టేషన్‌కు సంబంధించి అన్ని విషయాలు విద్యార్థులకు వివరించారు. తెలంగాణ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి మానవాహారంగా ఏర్పడి పోలీస్ అమరవీరులకు మౌనం పాటించారు. అనంతరం విద్యార్థులకు కామధేను కళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మధుకర్, జీవన్, కరుణ, గౌతమి, విద్యార్థులు పాల్గొన్నారు

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT NIZAMABAD.
O.S.No. 17 of 2024.

Between:-
Bhupalawar Srinivas Rao and another.
..PLAINTIFFS.
AND
Nandaram Sayagoud and another
...DEFENDANTS.

To,
D1: Nandaram Sayagoud, S/o Ramagoud, Age: 52 years, Occ: Business, R/o H.No. 6-2-125, Subhashnagar, Nizamabad.
D2: Smt. Nandaram Vijaya, W/o Nandaram Saya Goud, Age: 44 years, Occ, House wife, R/o H.No. 6-2-125, Subhashnagar, Nizamabad.

Whereas the above named Plaintiffs have filed the above suit against you for Specific performance of contract.

Take notice that the above case is finally posted on **30-10-2024** for your appearance. If you fail to appear before the above Hon'ble Court on **30-10-2024 at 10.30 a.m.** the matter will be decided in your absence, by setting you exparte.

// BY ORDER OF THE COURT //
D. KRISHNA,
Advocate, Nizamabad.

PUBLIC NOTICE

It is here by informed to public in general that my client K. Nagasheshulu S/o Nageshwer Rao, R/o Station Ghanpur, Dichpally, Cell:7780528472, hereby declares the Agreement of sale, Dt: 12/07/2024 regarding sale ofH.No:4-83/3/1, in Sy.No:69, Extent 218 Sq. Yds, Saledeed: 1630/2011, 4040/2011,entered with Nandigala Jayaprakash,S/o Nandigala Ratnaiah, R/o H.No S/270, 7th Batallion, Rajaram Nagar, station Ghanpur, Dichpally, stood cancelled on Dt:11/08/2024, as only earnest money was given and remaining sale consideration was not paidas per explicitly penned conditions on timei.e.byDt:11/08/2024,and since. then N.Jayaprakash vacated Aadhar address without information, my clients phone calls, whatsapp messages are unanswered, legal notices returned undelivered & is untraceable. No claims shall be entertained regarding Agreement of sale, Dt: 11/08/2024 which is Invalid & not legally binding on my client K.Nagasheshulu.

Through:-
K.N. Shastry Advocate,
101, Sai plaza Block,
Rajarajeshwari Nagar, Kondapur
Hyderabad
Cell: 90304 01114

జాప్యానికి తావులేకుండా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ మంజూరు

- చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు
- రాజీవ్ గాంధీ ఆడిటోరియం ఆధునికీకరణకు రూ. 50 లక్షలు మంజూరు

నవతెలంగాణ-కంఠేశ్వర్

జాప్యానికి తావులేకుండా అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు మంజూరు చేయాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో సోమవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా విచ్చేయగా, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్, టి.జీవన్ రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొని 513 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. లక్షా 116 చొప్పున మొత్తం రూ.5.13 కోట్ల పైచిలుకు విలువ కలిగిన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద ఆడబిడ్డల పెళ్లికి ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ఎలాంటి జాప్యానికి తావులేకుండా జర గకుండా లబ్ధిదారులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసు కున్న నెల రోజుల వ్యవధిలోనే అర్హులైన వారికి షాదీముబారక్, కల్యాణలక్ష్మి పథకం కింద చెక్కులు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఒకవేళ దరఖాస్తులు తిరస్కరిస్తే, అందుకు గల కారణాలను దరఖాస్తుదారుడికి తెలియజేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయకుండా వారికి సకాలంలో చెక్కులు మంజూరయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని మంత్రి స్పష్టం చేశారు. దళారుల ప్రమేయం లేకుండా, పూర్తి పారదర్శకంగా మంజూరీ ప్రక్రియ జరగాలని అన్నారు. నిజానికి గత ప్రభుత్వ బాధ్యతారాహిత్య పాలన కారణంగా ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ 8 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, ప్రతీ నెల వడ్డీ రూపేణా రూ. 6 వేల కోట్లను ప్రభుత్వ ఖజానా నుండి చెల్లించాల్సి వస్తోందని మంత్రి జూపల్లి ఆక్షేపించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకునేలా ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లాకు ఇంజనీరింగ్ కాలేజ్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను మంజూరు చేయించేలా, 20, 21 ప్యాకేజీల పనులను పూర్తి చేయించేందుకు చొరవ చూపుతానని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు వేదికగా ఉన్న రాజీవ్ గాంధీ ఆడిటోరియం ఆధునికీకరణకు రూ. 50 లక్షలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి జూపల్లి ప్రకటించారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ షాదీముబారక్, కల్యాణలక్ష్మి కింద లక్షా 116 రూపాయల చొప్పున లబ్ధిదారులకు తోడ్పాటును అందించడం జరుగుతోందన్నారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందని అన్నారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో పయనింపజేసేందుకు పార్టీలకు అతీతంగా పని చేద్దామని పిలుపునిచ్చారు. అర్బన్ శాసన సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. నిర్లక్ష్యానికి గురైన నిజామాబాద్ నగర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, రాష్ట్ర సహకార సంఘాల చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

జీవో 29 రద్దు చేయాలి

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ

నవతెలంగాణ కంఠేశ్వర్

జీవో 29 రద్దు చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ అన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ జీవో 29 రద్దు చేయాలని, ఈడబ్ల్యూఎస్ అవసరం లేదని, సమగ్ర కులగణన వెంటనే పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా పలువురు జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులకు పదవుల నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ పోతనకర్ లక్ష్మీనారాయణ, గౌరవాధ్యక్షులు బొబ్బిలి నరసయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనుగందుల మురళి, ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి రేవంత్, జిల్లా అధికార ప్రతినిధి అమంద్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ



భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

22, 23 డివిజన్‌లో సీసీ రోడ్, బీటీ రోడ్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, నగర మేయర్ నీతు కిరణ్ పాల్గొని భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 23వ డివిజన్‌కు స్పెషల్ ఫండ్ 11.5 లక్షలు, జనరల్ ఫండ్ 10 లక్షలు, పట్టణ ప్రగతి ద్వారా 10 లక్షల నిధులతో హనుమాన్ నగర్, పద్మనగర్ లో సీసీ రోడ్, బీటీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నగర అభివృద్ధికి, సుందరీకరణకు స్పెషల్ ఫండ్ 100 కోట్ల నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 15వ ఫైనాన్స్ కమిషన్ బకాయి నిధులు చెల్లించి, నగర అభివృద్ధికి నిధులు కేటాయించాలని సూచించారు. 23,24 డివిజన్‌ను కలిపే రోడ్ నిర్మాణానికి విశ్వశాంతి యాజమాన్యం రోజరాణి 300 గజాలు ఉచితంగా ఇవ్వడం సంతోషం అని అభినందించారు. 22వ డివిజన్లో మహలక్ష్మి నగర్ లో జనరల్ ఫండ్ 10 లక్షల నిధులతో సీసీ రోడ్ నిర్మాణపనులకు కూడా భూమి పూజ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో 23,22వ డివిజన్ కార్పొరేటర్లు మల్లేష్ యాదవ్, పంచారెడ్డి లావణ్య లింగం, బీజేపి నాయకులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, ప్రభాకర్, ఎర్రగుంట లక్ష్మణ్, హరీష్ రెడ్డి,తైరంకొండ మురళి, హరీష్, దర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సాఫ్ట్ బాల్ పోటీల్లో గురుకుల క్రీడాకారుల వల్లే బంగారు పతకం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో సాంఘిక సంక్షేమ పాఠశాల సుద్దపల్లి క్రీడాకారులు గోల్డ్ మెడల్ అందుకున్నట్లు సుద్దపల్లి గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ నళిని సోమవారం తెలిపారు. ఈనెల 18 నుండి 20 వరకు ఇన్నాంట్ జీసస్ హై స్కూల్, రెడ్డిపాలెం,ఏనుమాముల, వరంగల్ లో జరిగిన సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ పోటీలలో ఫైనల్ మ్యాచ్‌లో నిజామాబాద్ జిల్లా బాలికల జట్టు మహబూబ్ నగర్ జట్టుపై 05-04 పరుగుల తేడాతో విజయం సాధించారన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులు లిఖిత, నిషిత, కీర్తన, సాన్వి, శ్రీ నిత్య చిత్ర, వర్షిణిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ స్వప్న, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ వనిత ,స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ అనుష, శ్రీలత, సాఫ్ట్ బాల్ అకాడమీ కోచ్ వి. మౌనిక పాఠశాల సిబ్బంది పాల్గొని అభినందించారు.

కారు బోల్తా త్రుటిలో తప్పిన ప్రాణాపాయం

నవతెలంగాణ-మెండోర



బోల్తా పడ్డ కారు

వెల్గటూర్ గ్రామ శివారులో గల గుండేవాగు సమీపంలో ఆదివారం వెల్గటూర్ గ్రామానికి చెందిన కొల్వపల్లి రాజు కారు పల్టీ కొట్టిందని, ఎవరికి ప్రమాదం జరగకుండా స్వల్ప గాయాలతో బయటపడ్డారనీ ఎస్ఐ నారాయణ తెలిపారు. మోర్తాడ్ మండలం శెట్ పల్లి గ్రామానికి చెందిన జాని.గంగాధర్ వెల్గటూర్ గ్రామ శివారులో గల గుండె వాగు దగ్గర బిటి రోడ్డుపై వరి ధాన్యం ఆరబెట్టారు. ధాన్యం సంచుల్లో నింపి నలుపు రంగు తాడిపత్రిలు కప్పారు. వెల్గటూర్ గ్రామానికి చెందిన కొల్వపల్లి.రాజు మేస్త్రి పని చేయడానికి ఆర్మూర్ నుండి లేబర్ సంతోష్ , రవి బ్రహ్మయ్యగారు వాళ్ళ నాన్నను కారులో ఎక్కించుకుని వస్తున్నారు. వెల్గటూర్ గ్రామ శివారులోని గుండె వాగు దగ్గర జాతీయ రహదారి బీటీ రోడ్డుపై శెట్పల్లి గ్రామానికి చెందిన రైతు వరి ధాన్యం కుప్పలు వేసి ధాన్యం సంచులు నింపి పెట్టి నలుపు తాడిపత్రి కప్పడంతో ఎదురుగా మోటార్ సైకిల్ రావడంతో ఏర్పడక వరి ధాన్యం కుప్ప పైకి ఎక్కించడంతో సంచులకు ఢీకొనగా కారు బోల్తా పడింది. కారులో ఉన్నవారికి ఎటువంటి ప్రాణాపాయం కలగకుండా స్వల్ప గాయాలతో బయటపడ్డారు. దీంతో వాహనదారులు గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. బాధితుడు కొల్లపల్లి.రాజు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నారాయణ పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

నవతెలంగాణ- ఆర్మూర్

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లాల అర్బన్-17వ బాల బాలికల కబడ్డీ సెలక్షన్ ఆలూరు పాఠశాలకు చెందిన శంకర్ గౌడ్ అనే విద్యార్థి ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పిడి రాజేష్ సోమవారం తెలిపారు. ప్రధానోపాధ్యాయులు నరేందర్ విద్యార్థిని అభినందించి రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనపరిచి భవిష్యత్తులో మరింత రాణించాలని కోరారు. నవంబర్ 3నుండి 5వ తేదీ వరకు మహబూబ్ నగర్‌లో జరిగే జూనియర్స్ బాలుర కబడ్డీ పోటీలలో పాల్గొంటున్నట్టు తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన పోతు నాగరాజుకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కొంతకాలంగా నాగరాజు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చుల కోసం పడుతున్న ఇబ్బందులను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆయన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని పంపించగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధితుడు ఇంటికి వెళ్లి అందించి పరామర్శించారు. ఇకముందు కూడా అండగా ఉంటామని బాధితులు నాగరాజుకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్ముల రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి విజయ్ కుమార్, ఏనేడ్ల గంగారెడ్డి, పత్రి రవి, తక్కురి రాజశేఖర్, శేఖర్, రాజారెడ్డి, నరేందర్, మారుపాక నరేష్, తదితరులు పాల్గొన్నారు.

నుడా చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

నుడా చైర్మన్ కేశ వేణును జక్రాన్‌పల్లి మాజీ సర్పంచ్ కాట్పల్లి నర్సారెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, మండల మాజీ వైస్ ఎంపీపీ జితేందర్ నాయక్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ముత్యాల సునీల్

నవతెలంగాణ-భీంగల్ రూరల్

మండలంలోని ఎర్రోడి గల్లికి చెందిన ద్యాగ నర్సయ్య వాళ్ల నాన్న చిన్న నర్సయ్య చనిపోవడంతో బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బడా భీంగల్ గ్రామానికి చెందిన ఈనాడు విలేకరి ధనుంజయ వాళ్ల నాన్న ముత్తేన్న చనిపోవడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రాస్తారోకో

నవతెలంగాణ- నవీపేట్

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని కోరుతూ మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి తహసీల్దార్ వెంకటరమణకు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సరీన్ మాట్లాడుతూ గ్రామాల్లో రైతులు వరి కోతలు కోసి నెల రోజులు గడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో దళారులను ఆశ్రయించాల్సి వచ్చి తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్న ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ప్రకటించిందని కానీ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం వెనక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. వర్షాలతో ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కాబట్టి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాధ, పద్మ, గంగాలత, ప్రధాన కార్యదర్శులు ఆనంద్, రాజేంద్ర గౌడ్, రామకృష్ణ, నాయకులు వంశీ మోహన్, శ్రీనివాస్ గౌడ్, భోజన్న, రాజశేఖర్, రాము తదితరులు పాల్గొన్నారు.

అయోడిన్ లోపంతో అనేక అనర్థాలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

గ్లోబల్ అయోడిన్ లోప అనర్థాల నివారణ దినోత్సవం పురస్కరించుకొని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలైన అర్సపల్లి, మాలపల్లిలో సోమవారం అవగాహన కల్పించినట్టు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణ ఆరోగ్య కేంద్రం అర్సపల్లిలో మాట్లాడుతూ.. అయోడిన్ లోపం ద్వారా థైరాయిడ్ గ్రంధి నుండి థైరాక్సిన్ హార్మోను విడుదల తగ్గడం ద్వారా పిల్లలు, మహిళలు, యువకులు వయోజనులలో వయసులవారీగా వివిధ రూపాల్లో కనిపిస్తాయన్నారు. ముఖ్యంగా పిల్లల్లో జ్ఞాపకశక్తి గ్రహణ శక్తి లోపించడం శారీరక మానసిక ఎదుగుదల తగ్గిపోవడం, మెదడు ఎదుగుదల లేకపోవడంతో పిల్లలు మానసిక వైకల్యానికు గురి అవుతునారన్నారు. మహిళల్లో తరచుగా గర్భవిచ్ఛిత్తి జరగడం, పిండం ఎదుగుదల సరిగా లేక తక్కువ బరువుతో శిశువులు జన్మించడం, మృత శిశువు జననం, అవయవ లోపాలతో జన్మించడం, గాయిటర్, గొంతులో వాపు, నీరసం, బలహీనత, హార్మోన్ల అసమతుల్యం, వెంట్రుకలు రాలిపోవడం లాంటి అనేక అనర్థాలు మహిళల్లో పిల్లల్లో సంభవిస్తాయని తెలియజేశారు. పట్టణ ఆరోగ్య కేంద్రం మాలపల్లిని సందర్శించి ప్రభుత్వ పాఠశాలలోని వంటశాలను అంగన్వాడీ కేంద్రాన్ని వారు వాడుతున్నటువంటి అయోడైజ్డ్ సాల్ట్‌ను పరీక్షించడంతోపాటు వంటగదిశుభ్రత అయోడిన్ ఉప్పు వాడుక విధానము జాగ్రత్తలపై వంట మనుషులకు, ఆయాలకు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ అజ్మతున్నేసా బేగం, డాక్టర్ గంగా దినేష్ , ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఫాజల్ జిల్లా ఆరోగ్య విద్యా బోధకులు ఘన్పూర్ వెంకటేశ్వర్లు, శశికళ, కవిత , ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు, గర్భిణీ స్త్రీలు, మహిళలు పాల్గొన్నారు.